థైరాయిడ్‌తో బాధపడుతున్నారా..? ఈ ఆహారాలను తినండి.. ఎంతో మేలు జరుగుతుంది..!
2లో

రంగారెడ్డి
# సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229
గురువారం 06-3-2025, సంపుటి : 01, సంచిక : 66, పేజీలు : 12 వెల : 2/-

ఎలిమినేడులో వెంకటరామయ్య విద్య, వైద్య సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు
4లో

## దేళ్లు అధికారం ఇస్తే గాడిదలు కాశారా?: వైసీపీపై షర్మిల ఫైర్

- పోలవరం ప్రాజెక్టు నిర్వీర్యం చేసే కుట్రలో చంద్రబాబు భాగస్వామి అంటూ షర్మిల వ్యాఖ్యలు
- ఈ కుట్రకు కర్త, కర్మ, క్రియ జగనే అంటూ విమర్శలు
- పోలవరంపై మాట్లాడే నైతిక అర్హత వైసీపీకి లేదని స్పష్టీకరణ



**హైదరాబాద్ :** పోలవరం ప్రాజెక్టును నిర్వీర్యం చేసే కుట్రలో చంద్రబాబు భాగస్వామి అయితే... కర్త, కర్మ, క్రియ జగనే అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. పోలవరం ప్రాజెక్టుపై మాట్లాడే నైతిక అర్హత వైసీపీకి లేదని స్పష్టం చేశారు. ఐదేళ్లు అధికారం ఇస్తే గాడిదలు కాశారా? ప్రాజెక్టు ఎత్తు 45.72 మీటర్ల నుంచి 41.15 మీటర్లకు కుదించే ప్రతిపాదనకు ఒప్పుకున్నది మీరు కాదా? అని నిలదీశారు. నాడు ప్రధానమంత్రికి రాసిన లేఖల్లోనూ 41.15 మీటర్లకు నిధులు విడుదల చేయాలని కోరింది మీరు కాదా? అని ప్రశ్నించారు. మరోవైపు, పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపుపై కూటమి ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా

మిగతా 2లో

## ఆత్మహత్యాయత్నం చేసినట్టు వార్తలు.. స్పందించిన గాయని కల్పన

- తాను ఆత్మహత్యాయత్నం చేయలేదన్న కల్పన
- కూతురుతో మనస్పర్థల వల్ల నిద్రపట్టక అధిక మొత్తంలో నిద్రమాత్రలు వేసుకున్నట్లు వెల్లడి
- ఈ ఘటనలో ఎవరి ప్రమేయం లేదని కల్పన చెప్పారన్న పోలీసులు



**హైదరాబాద్ :** తన కూతురు విషయంలో తాను ఆత్మహత్యాయత్నం చేశానని జరుగుతోన్న ప్రచారంపై ప్రముఖ గాయని కల్పన స్పందించారు. తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడలేదని ఆమె తెలిపారు. తన కూతురు విషయంలో చోటు చేసుకున్న మనస్పర్థల వల్ల నిద్ర పట్టకపోవడంతో అధిక మొత్తంలో నిద్రమాత్రలు వేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కూకట్‌పల్లి హసింగ్ బోర్డు పోలీసులు ప్రెస్ నోట్ విడుదల చేశారు. తాను ఆత్మహత్యాయత్నం చేయలేదని, ఈ ఘటనలో ఎవరి ప్రమేయం లేదని కల్పన చెప్పినట్లు

మిగతా 2లో




## రేవంత్ కావాలనే నన్ను సస్పెండ్ చేయించారు


**- తీన్మార్ మల్లన్న**

**హైదరాబాద్:** పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడున్నారనే కారణంతో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ కొద్ది రోజుల క్రితం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై మల్లన్న బుధవారం సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. 'కులగణన సర్వే పత్రాలను తగలబెడితే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా?' అని ఆయన ప్రశ్నించారు. రాహుల్ గాంధీ తల ఎత్తుకునేలా సర్వే జరగాలని ముఖ్యమంత్రికి సూచించిన విషయాన్ని ఆయన వెల్లడించారు. అందుకే రేవంత్ రెడ్డి తనను సస్పెండ్ చేయాలని చాలాకాలంగా అనుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసిలకు గట్టి మద్ధతు లభించిందని..

మిగతా 2లో



- పరాయి మగాడి కోసం.. రాత్రికి రాత్రే రక్త చరిత్ర..
- నా అనుకున్న వాళ్లే నరకం చూపిస్తున్నారు..



మనిషిని మనిషి చంపుకోవటమే దారుణం.. అలాంటిది అయినవాళ్లు తమ ఆత్మీయులను, కుటుంబసభ్యులను దారుణంగా కడతేర్చటం.. ఇంకా గుండెల మీద వేసుకుని పెంచిన కన్నతల్లిని చంపిన కన్నకొడుకు.. జన్మనిచ్చిన తండ్రిని అతి కిరాతకంగా హత్య చేసిన పుత్రరత్నం.. ఎంతో అనురాగంతో పెంచి పెద్దచేసిన తాతయ్యను కసితీరా కత్తిపోట్లతో కడతేర్చే మనుమడు.. ఇంకా నాతిచరామి అంటూ ఏడడుగులు వేసిన భర్తను పైలోకాలకు పంపే భార్య.. అలాగే ఇంటి దీపాన్ని ఆర్పేసుకునే మరో ఇలా ఒకటేమిటి కన్నవారిని, కట్టుకున్నవారినీ, ఇంకా చెప్పాలంటే అయినవారినీ, తమవారినే పొట్టనపెట్టుకుంటున్న కిరాతకులు రోజుకొకరు కనిపిస్తున్నారు.. అసలు మనిషనేవాడు మాయమైపోతున్నాడనే కవి మాటను నిజం చేస్తున్నారు. చికెన్ కోసం కోడిని చంపినంత ఈజీగా, మటన్ కోసం మేక గొంతు కోసినంత ఈజీగా.. సాటి మనిషిని చంపేస్తున్నారు. ఒక దగ్గర చెరువులో బాడీ పార్ట్స్ కనిపించాయి.

# మాయమైపోతున్నాడు... మనిషి...




మనిషి ఆకారంలో వచ్చేంత వరకు ఎక్కడెక్కడో పడేసిన ఆ శరీర భాగాలను తీసుకొచ్చి కలిపితే.. మొత్తం ఐదు ముక్కలుగా నరికి పడేశారని అర్థమైంది. కారకులు ఎవరా అని ఆరా తీస్తే.. భార్యే ఆ పని చేసిందని తేలింది. ఎందుకు చంపావ్ అని పోలీసులు తమ స్టైల్‌లో అడిగితే.. 'పరాయి మగాడి కోసం' అని చెప్పింది. భర్త స్నేహితుడితోనే వివాహేతర సంబంధం పెట్టుకున్న ఆ ఇల్లాలు.. అడ్డుగా ఉన్నాడని ఇంటాయన్నే కిరాతకంగా చంపేసింది. ఉత్తరప్రదేశ్‌లోని పిలిభిత్‌లో జరిగిందీ ఘోరం. 'ఇలాంటోళ్లు కూడా ఉంటారా' అనే సంఘటన నెల క్రితం జరిగింది. దేశవ్యాప్తంగా సెన్సేషన్ అయిందా వార్త..

**నీచం.. ఎన్నో ఘటనలు..**

'అప్పులున్నాయ్.. పిల్ల చదువుకు డబ్బులు కావాలి, అందుకు ఓ పని చేయగలవా' అని అడిగింది ఇంటావిడ. 'కిడ్నీ అమ్మితే 10 లక్షలు వస్తాయ్' అని చెప్పే సరికి.. 'సరే అప్పులు తీరతాయి కదా' అని కిడ్నీ ఇచ్చేశాడా భర్త. అంతే.. 10 లక్షలు చేతిలో పడగానే సోషల్ మీడియాలో పరిచయమైన ప్రియుడితో కలిసి వెళ్లిపోయింది ఆ భార్య. పశ్చిమ బెంగాల్‌లో జరిగిందీ సీన్. చెప్పడానికే అసహ్యం అనిపించే ఘోరం ఒకటి జరిగింది. తాగడానికి డబ్బుల్లేవని.. తన స్నేహితులతోనే

మిగతా 3లో



## భారతదేశంపై సుంకాలు విధిస్తామన్న ట్రంప్.. ఏప్రిల్ 2 నుంచి అమలు..!

**అమెరికా :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికా కాంగ్రెస్(పార్లమెంటు)ను ఉద్దేశించి ప్రసంగించారు. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అమెరికా కాంగ్రెస్‌ను ఉద్దేశించి చేసిన తొలి ప్రసంగం ఇది. ప్రపంచం మొత్తం ట్రంప్ ప్రసంగాన్ని చూస్తోంది. ఈ తరుణంలో ఆయన సుంకాలపై సంచలన ప్రకటన చేశారు. తమ నుంచి ఎవరు సుంకాలు వసూలు చేసినా, వారి నుంచి సుంకాలు వసూలు చేస్తామని ట్రంప్ ప్రకటించారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం(మార్చి 4) అమెరికా కాంగ్రెస్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. అతను సుంకాల విషయంలో భారతదేశం మరియు చైనాలను ఇరుకున పెట్టాడు. భారత్, చైనా సహా పలు దేశాలపై ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు అమలు చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అమెరికా నుంచి ఎవరు సుంకాలు వసూలు చేసినా, వారి నుంచి సుంకాలు వసూలు చేస్తామని ట్రంప్ అన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ తన ప్రభుత్వ పనితీరు గురించి వివరించారు. అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి కాంగ్రెస్ జాయింట్ సెషన్‌లో డొనాల్డ్ ట్రంప్ ప్రసంగించారు. జనవరి 20న

మిగతా 2లో



## జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు పేరు ఖరారు

**హైదరాబాద్ :** ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సోదరుడు, జనసేన నేత నాగబాబు పేరు ఖరారైంది. ఆయన పేరును జనసేన అధినేత పవన్ ఫైనల్ చేశారు. దీంతో ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు త్వరలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. పూర్తి డీటేల్స్ తెలుసుకుందాం పదండి....ఏపీలోని ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక స్థానానికి అభ్యర్థి ఖరారయ్యారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా తన సోదరుడు నాగబాబు పేరును జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంపిక చేశారు. ప్రస్తుతం జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాగబాబుకు దక్కే పదవిపై కొంతకాలంగా అనేక రకాలు ఊహాగానాలు వినిపించాయి. అయితే తాజాగా నాగబాబును మండలికి పంపాలని పవన్ నిర్ణయించారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయాలని నాగబాబుకు పార్టీ సమాచారం ఇచ్చినట్టు తెలుస్తోంది. ఇటీవల సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. దాదాపు గంటపాటు సాగిన ఈ భేటీలోనే నాగబాబు అభ్యర్థిత్వంపై నిర్ణయం జరిగినట్టు

మిగతా 2లో

## ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు కళ్లు తెరవాలి.. లేదంటే చరిత్ర క్షమించదు : హరీశ్‌రావు



**సిద్దిపేట :** కాళేశ్వరం తెలంగాణ వరప్రదాయిని అని.. కాళేశ్వరం కుంగింది అన్నవారికి, ఈ నీళ్లు ఎక్కడి నుంచి వచ్చాయి? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. కాళేశ్వరం తెలంగాణ వరప్రదాయిని అని.. కాళేశ్వరం కుంగింది అన్నవారికి, ఈ నీళ్లు ఎక్కడి నుంచి వచ్చాయి? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కండ్లు తెరవండి.. లేదంటే చరిత్ర మిమ్ములను క్షమించదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం చంద్లపూర్‌లోని రంగనాయక సాగర్ ప్రాజెక్టును హరీష్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీష్ రావు గారు మాట్లాడు తూ.. రంగనాయక సాగర్‌లోకి కాళేశ్వరం పంప్ హౌస్‌ల ద్వారా నీటిని విడుదల చేసినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డికి

మిగతా 2లో

## అప్పులు తప్పని నాడు రాద్ధాంతం చేశారు..



2లో

## కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపు



2లో

- ఓటమి తేలడంతో కౌంటింగ్ హాలు నుండి వెళ్లిపోయిన నరేందర్ రెడ్డి
- బీజేపీ నేతలు, కార్యకర్తలు కలిసి తనను గెలిపించారన్న అంజిరెడ్డి
- మోదీ ప్రభావంతో బీజేపీ అభ్యర్థులు విజయాలు సాధిస్తున్నామని వ్యాఖ్య
- కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ ప్రారంభమైందన్న బండి సంజయ్



2

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కంటే ఎక్కువ సెక్యూరిటీని జగన్‌కు కల్పిస్తున్నాం: నారా లోకేశ్

- జగన్‌కు జడ్ ప్లస్ సెక్యూరిటీని కల్పిస్తున్నామన్న లోకేశ్
- వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వడం కుదరదని వ్యాఖ్య
- ప్రభుత్వం వ్యక్తిగత కక్షలకు వెళ్లడం లేదన్న లోకేశ్

# రేవంత్ కావాలనే నన్ను సస్పెండ్ చేయించారు

భవిష్యత్తులో మరింత బలంగా పోరాడుతామని అన్నారు. తనను సస్పెండ్ చేస్తే బిసిలు ప్రశ్నించరనే భ్రమ నుంచి రేవంత్ బయటకు రావాలని అన్నారు. అంతేకాక.. సమగ్ర కుటుంబ సర్వేను కెసిఆర్ పకడ్బందీగా నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కులగణన సర్వేలో అగ్రవర్ణాలను ఎక్కువగా.. బిసిలను తక్కువ చూపించారని ఆరోపించారు. కులగణన సర్వే చేస్తానని హామీ ఇచ్చారు కాబట్టే తాను కాంగ్రెస్ చేరానని తెలిపారు.

కెసిఆర్‌పై తాను పోరాటం చేసినప్పుడు కాంగ్రెస్ నేతలంతా ఎక్కడ ఉన్నారని ఆయన ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పరోక్షంగా బిజెపికి సహకరిస్తున్నారని అన్న మల్లన్న.. సంవత్సరం లోపే ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ఎందుకు వస్తుందో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. 2028లో బిసినే తెలంగాణ ముఖ్యమంత్రి అవుతాడని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్)ను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే.

ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి తనను రేవంత్ సస్పెండ్ చేయించారని మండిపడ్డారు. తనను సస్పెండ్ చేస్తే బీసీ ఉద్యమం ఆగిపోతుందననే భ్రమల్లో నుంచి రేవంత్ బయటకు రావాలని అన్నారు.

బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రాదో చూస్తామని చెప్పారు. రేవంత్ కు నచ్చకపోయినా... 2028లో బీసీ నేత ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాకు ఇబ్బంది ఉండకూడదనే ఉద్దేశంతోనే కులగణనను తప్పుగా చూపారని చెప్పారు. 90 ఏళ్ల తర్వాత కులగణన చేస్తే చప్పట్లు కొట్టేవాడు ఒకడు కూడా లేడని అన్నారు. కులగణనపై రేవంత్ తో చర్చకు తాను సిద్ధమని చెప్పారు. పక్కనున్న వాళ్లు బానిసలుగా బతకాలనేది రేవంత్ వ్యక్తిత్వమని విమర్శించారు. రేవంత్ చేసిన కులగణన చిత్తు కాగితంతో సమానమని అన్నారు.

కాంగ్రెస్ పార్టీలో కేవలం అగ్రవర్ణాలకు మాత్రమే అంతర్గత ప్రజాస్వామ్యం ఉందని మల్లన్న అన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ కు ఒక న్యాయం... తనకు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. వి. హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్ వంటి నేతలకు కాంగ్రెస్ లో స్వేచ్ఛ లేదని అన్నారు. పప్పు, బెల్లం మాదిరి రెడ్లు కార్పొరేషన్ పదవులను పంచుకున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి, ప్రధాని మోదీ ఒకరికొకరు సహకరించుకుంటున్నారని మల్లన్న ఆరోపించారు. చేవెళ్ల, మహబూబ్ నగర్, మల్కాజిగిరి ఎంపీ స్థానాలను బీజేపీ గెలుచుకోవడానికి రేవంత్ సహకరించారని ఆరోపించారు. మహబూబ్ నగర్, మల్కాజిగిరి స్థానాల నుంచి ఎంపీలను గెలిపించుకోలేని రేవంత్ రెడ్డి... తనను గెలిపించారా? అని ఎద్దేవా చేశారు. తెలంగాణలో బలమైన కేసీఆర్ తో తాను కొట్లాడినప్పుడు రేవంత్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. రేవంత్ కూర్చున్న ముఖ్యమంత్రి కుర్చీకి పునాది పడటానికి తానే కారణమని చెప్పారు.

# భారతదేశంపై సుంకాలు విధిస్తామన్న ట్రంప్.. ఏప్రిల్ 2 నుంచి అమలు..!

అధికారంలోకి వచ్చిన తర్వాత తన ప్రభుత్వం ఏమి చేసిందో, భవిష్యత్తు ప్రణాళికలు ఏమిటో ఆయన వివరించారు. ఈ సందర్భంగా రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ముగించడానికి ప్రయత్నిస్తూనే ఉంటానని ట్రంప్ అన్నారు. అమెరికా త్వరలోనే తిరిగి అగ్రస్థానానికి వచ్చిందని అన్నారు. అమెరికా గర్వం తిరిగి వచ్చిందని ట్రంప్ అన్నారు. విశ్వాసం తిరిగి వచ్చిందన్నారు. నాలుగేళ్లు, ఎనిమిదేళ్లలో సాధించిన దాని కంటే ఎక్కువగా తాను ఈ 43 రోజుల్లోనే సాధించినట్లు తెలిపారు. 6 వారాల్లో 400 కి పైగా నిర్ణయాలు తీసుకున్నానన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని అన్నారు. అమెరికాను మళ్ళీ గొప్పగా మార్చడానికి అందరూ కలిసి పనిచేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు.

WHO నుండి వైదొలగాలని నిర్ణయించుకున్నానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలిపారు. తన మొదటి పదవీకాలంలో చాలా నియమ నిబంధనలు రూపొందించానని, ఈసారి కూడా అదే చేస్తున్నానన్నారు. అమెరికాకు వాక్ స్వాతంత్ర్యం తిరిగి వచ్చింది. అమెరికా అధికారిక భాషగా ఇంగ్లీషును చేస్తూ ఒక ఉత్తర్వుపై సంతకం చేశానని ట్రంప్ తెలిపారు.

ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలకు నియామకాలు చేపడతామని ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. బిడెన్‌ను లక్ష్యంగా చేసుకుని ట్రంప్ మాట్లాడుతూ, తన ప్రభుత్వ హయాంలో గుడ్ల ధరలు ఆకాశాన్నంటాయని అన్నారు. కానీ ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచుతున్నామన్నారు. ఒక విద్యుత్ ప్లాంట్ నిర్మిస్తున్నామని, తమ ప్రభుత్వం అలాస్కాలో గ్యాస్ పైప్‌లైన్‌పై కూడా పని చేస్తోందన్నారు. పన్ను చెల్లింపుదారుల డబ్బును ఆదా చేయడానికి, %ఱూ+జు%ని ఏర్పాటు చేసామన్నారు. దాని బాధ్యతను ఎలోన్ మస్క్‌కి అప్పగించానని, అతను ఇక్కడ ఉన్నట్లు తెలిపారు. భారీ పన్ను కోతలను ప్రకటించారు డోనాల్డ్ ట్రంప్. చైనా, భారత్, బ్రెజిల్ వంటి దేశాలు మన నుంచి సుంకాలు వసూలు చేస్తున్నాయని, ఇది మంచిది కాదన్నారు. ఏ దేశం మన నుండి సుంకాలు వసూలు చేసినా, మనం కూడా వారి నుంచి వసూలు చేస్తామని ఆయన అన్నారు. ఇది ఏప్రిల్ 2 నుండి ప్రారంభమవుతుంది. అమెరికాను మళ్ళీ ధనవంతులుగా మార్చడానికే సుంకాలు అని ట్రంప్ అన్నారు.

తన ప్రసంగంలో, ట్రంప్ పోలీసుల కోసం ఒక కీలక ప్రకటన చేశారు. అమెరికాలో పోలీసు అధికారిని చంపడం మరణశిక్ష అని ఆయన అన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడానికి తాను అన్ని ప్రయత్నాలు చేస్తానని ట్రంప్ అన్నారు. ఉక్రెయిన్‌ను రక్షించడానికి డబ్బు ఖర్చు చేసామని, అలాగే శాంతి కోసం కృషి చేస్తూనే ఉంటామన్నారు. యుద్ధంలో సామాన్యులు చనిపోతారని ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు.

అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత మంగళవారం ట్రంప్ తొలిసారిగా కాంగ్రెస్ (పార్లమెంట్)ను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా, ఆయన భార్య మెలానియా సాధారణ నేపథ్యాల నుండి చాలా మందిని ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించారు. వారిలో గత సంవత్సరం తుపాకీదారుడి చేతిలో మరణించిన అగ్నిమాపక సిబ్బంది కుటుంబాన్ని, రష్యా ప్రభుత్వం బందీగా ఉంచిన అమెరికన్ టీచర్‌ను, అక్రమ వలసదారుడి దాడిలో మరణించిన యువ నర్సింగ్ విద్యార్థి కుటుంబాన్ని అమెరికా ప్రథమ మహిళ మెలానియా ఆహ్వానించారు.

# ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు కళ్లు తెరవాలి.. లేదంటే చరిత్ర క్షమించదు : హరీశ్‌రావు

ధన్యవాదాలు. సిద్దిపేట నియోజకవర్గంలో 50 వేల ఎకరాల్లో పంట సాగు అవుతుంది. పంట చేతికొచ్చే సమయానికి నీళ్లు లేకపోతే రైతులు ఇబ్బంది పడతారని విజ్ఞప్తి చేయగా, అనంతసాగర్ నుండి 1 టిఎంసి నీళ్లను రంగనాయక సాగర్‌కు పంపినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు. నా కోరిక మేరకు ఒక్క టిఎంసి నీటిని ఉత్తమ్ కుమార్ రెడ్డి విడుదల చేశారని హరీశ్‌రావు తెలిపారు.

**గోరంతను కొండంత చేసి బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం..**

గత ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తుడిచిపెట్టాలని చూస్తుంది.. ప్రజలకు నష్టం చేయకూడదు. ఎస్సారెస్పీ స్టేజ్ 2లో తుంగతుర్తి, కోదాడ, సూర్యాపేట, భూపాలపల్లి ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయి. ఎస్సారెస్పీ నీరు తగ్గినప్పటికీ, కాళేశ్వరం ద్వారా రెండు పంటలకు సాగునీరు విడుదల చేశాం. కాళేశ్వరంలో 15 రిజర్వాయర్లు బాగున్నాయి, 23 కిలోమీటర్ల టన్నెల్స్ బాగున్నాయి, 19 సబ్ స్టేషన్లు బాగున్నాయి, 21 హౌసులు బాగున్నాయి, ప్రెజర్ మైన్లు బాగున్నాయి. మేడిగడ్డలో ఏడు బ్లాకులు ఉంటే, అందులో ఒక్క బ్లాక్‌లో ఒక్క పిల్లర్ మాత్రమే కుంగిపోయింది. కానీ గోరంతను కొండంత చేసి బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం చేశారు. అధికారంలోకి వచ్చారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**పెండింగులో ఉన్న పంట కాలువల పనులు పూర్తి చేయాలి..**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు అయింది. ఈ 15 నెలల్లో మేడిగడ్డ పిల్లర్లను బాగు చేసే తీరిక ప్రభుత్వానికి లేదు. నేడు గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. ఆ నీళ్లను లిఫ్ట్ చేసి లక్షల ఎకరాల పంటను కాపాడే అవకాశం ఉంది. కేసీఆర్ మీద కోపంతోనే, బీఆర్ఎస్ మీద కోపంతోనే, తెలంగాణ రైతులకు అన్యాయం చేయకూడదని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ ప్రాంతంలో 500-1000 ఫీట్ల బోర్లు వేసినా నీళ్లు వచ్చే పరిస్థితి ఉండేది కాదు.

ఈరోజు రంగనాయక సాగర్ కింద, అనంతసాగర్ కింద, మల్లన్న సాగర్ కింద పండే పంట కాళేశ్వరం పంట కాదా? కళ్లు ఉండి కల్లు లేని కబోధుల్లా.. చెవులు ఉండి చెవిటివాళ్లలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని హరీశ్‌రావు మండిపడ్డారు. పెండింగులో ఉన్న పంట కాలువల పనులు పూర్తి చేయాలి. రైతులతో పాటు మత్స్య సంపద కూడా పెరిగి, మత్స్యకారులకు ఆదాయం వస్తుంది. అన్ని వర్గాలకు మంచిచేసే ఇలాంటి ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయకూడదు అని హరీశ్‌రావు సూచించారు.

# అప్పులు తప్పని నాడు రాద్ధాంతం చేశారు..

**హైదరాబాద్ :** 15 నెలల్లోనే 1.65లక్షల కోట్ల అప్పు చేశారు.. కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ధ్వజం అప్పు చేసి, పప్పు కూడు అనేది నాటి సామెత.. అప్పు చేసి, చిప్ప కూడు అనేది నేటి కాంగ్రెస్ ఏడాది పాలన ఘనత అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తట్టెడు మట్టి తీసింది లేదు.. ఒక్క పథకం అమలు చేసింది లేదు.. గల్లీలో గాలిమాటలు, ఢిల్లీకి ధనం అప్పులు తప్పని నాడు రాద్ధాంతం చేశారు.. 15 నెలల్లోనే 1.65లక్షల కోట్ల అప్పు చేశారు.. కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ధ్వజం అప్పు చేసి, పప్పు కూడు అనేది నాటి సామెత.. అప్పు చేసి, చిప్ప కూడు అనేది నేటి కాంగ్రెస్ ఏడాది పాలన ఘనత అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నాడు అప్పు చేసి 70 లక్షల అన్నదాతలకు అండగా నిలిచి వారికి రైతుబంధు కింద రూ.73 వేల కోట్లు ఖాతాల్లోకి వేసి.. రూ.28 వేల కోట్లు రుణమాఫీ చేసి.. రూ.6 వేల కోట్లతో రైతుబీమా చేసి.. లక్ష 11 వేల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందేలా చేసి.. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు.. పారిశ్రామిక, గృహావసరాలకు 24 కరెంటు అందించి.. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల, సీతారామసాగర్ కట్టి 45 వేల చెరువులు కుంటలు బాగుచేసి.. 45 లక్షల మందికి పైగా ఆసరా ఫించన్లతో అండగా నిలిచి.. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, కళ్యాణలక్ష్మి, వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు, 30 మెడికల్, నర్సింగ్ కాలేజీలను ఏర్పాటుచేస్తే అప్పులు తప్పని రాద్ధాంతం చేశారని విమర్శించారు. 15 నెలల పాలనలో రూ.1.65 లక్షల కోట్లు అప్పు చేసి.. రుణమాఫీ ఎగ్గొట్టి.. రైతుబంధు ఎగ్గొట్టి.. రైతుబీమా లేకుండా చేసి.. కరెంటుకు కోతలు వేసి.. గురుకులాలను గాలికి వదిలేసి.. కాళేశ్వరాన్ని ఎండబెట్టి.. పాలమూరు రంగారెడ్డిని పడావుపెట్టి.. శ్రీశైలం సొరంగం కుప్పకూల్చి 8 మంది ప్రాణాలు బలితీసుకున్న బాధ్యతలేని ప్రభుత్వం ఇది అని కాంగ్రెస్‌పై కేటీఆర్ మండిపడ్డారు. తట్టెడు మట్టి తీసింది లేదు.. ఒక్క పథకం అమలు చేసింది లేదు.. గల్లీలో గాలిమాటలు, ఢిల్లీకి ధనం మూటలు మోసుడు తప్ప.. 15 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏంటి అని నిలదీశారు. నాడు అప్పులు తప్పని అడ్డగోలు అభాండాలు.. నేడు అందినకాడికి అప్పులు అని విమర్శించారు.

# కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపు

కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో ఆయన కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిపై విజయం సాధించారు. తన ఓటమి తేలడంతో నరేందర్ రెడ్డి కౌంటింగ్ హాలు నుండి బయటకు వెళ్లిపోయారు. కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు మూడు రోజుల పాటు ఉత్కంఠగా సాగింది. బీజేపీ అభ్యర్థి విజయాన్ని ఎన్నికల అధికారి అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి 78,635 ఓట్లు రాగా, రెండో స్థానంలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి 73,644 ఓట్లు వచ్చాయి. 63,404 ఓట్లతో బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మూడో స్థానంలో నిలిచారు.

**అందరూ కలిసి నన్ను గెలిపించారు: అంజిరెడ్డి**

బీజేపీ నేతలు, కార్యకర్తలంతా కలిసి తనను గెలిపించారని గెలుపొందిన అభ్యర్థి అంజిరెడ్డి అన్నారు. విజయం కోసం కృషి చేసిన పార్టీ నేతలు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభావంతో బీజేపీ అభ్యర్థులం విజయాలు సాధిస్తున్నామని అన్నారు.

**కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ ప్రారంభమైంది: బండి సంజయ్**

అంజిరెడ్డి గెలుపు కోసం చాలామంది కష్టపడ్డారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇక్కడ గ్రాడ్యుయేట్, టీచర్స్ రెండు ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీజేపీ అభ్యర్థులే గెలిచారని, ఇది చాలా సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. కిషన్ రెడ్డి నేతృత్వంలో ఇది తమకు నాలుగో విజయమన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, లోక్ సభ ఎన్నికల్లో ఎనిమిది మంది ఎంపీలు, నిన్న టీచర్, నేడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించామన్నారు. మోదీ నీతి, నిజాయతీతో కూడిన పాలనను గుర్తించి ప్రజలు పట్టం గడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆరోపించారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతలు ఇన్నాళ్లు ఈవీఎంలపై ఆరోపణలు చేస్తున్నారని, ఇప్పుడు బ్యాలెట్ పద్ధతిలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ గెలిచిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి కౌంట్ డౌన్ మొదలైందని బండి సంజయ్ అన్నారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటూ బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

ఆరు గ్యారెంటీల అమలు, ఉద్యోగాల భర్తీ, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. అంజిరెడ్డి గెలుపు నేపథ్యంలో కరీంనగర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. అక్కడకు వచ్చిన బండి సంజయ్‌కి అంజిరెడ్డి స్వాగతం పలికారు. బండి సంజయ్, అంజిరెడ్డిలను కార్యకర్తలు తమ భుజాలపై కూర్చోబెట్టుకొని ఊరేగించారు.

# ఆత్మహత్యాయత్నం చేసినట్టు వార్తలు.. స్పందించిన గాయని కల్పన

పోలీసులు పేర్కొన్నారు. నిద్రమాత్రలు అధికంగా వేసుకోవడం వల్ల ఇలా జరిగిందని వెల్లడించారు. కల్పన ఐదేళ్లుగా భర్తతో కలిసి హైదరాబాద్‌లో నివాసముంటున్నారని పోలీసులు వెల్లడించారు. కూతురు దయా ప్రసాద్‌కి, కల్పనకు చదువు విషయంలో మనస్పర్థలు వచ్చాయని తెలిపారు. హైదరాబాద్‌లోని ఇంటికి కల్పన ఒక్కరే వచ్చారని వెల్లడించారు. భర్త ప్రసాద్... కల్పనకు పలుమార్లు ఫోన్ చేశారని, ఆమె ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో కాలనీ వెల్ఫేర్ సభ్యులకు ఫోన్ చేశారని పోలీసులు వెల్లడించారు. వెల్ఫేర్ సభ్యులు డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారని తెలిపారు. పోలీసులు, కాలనీ వెల్ఫేర్ సభ్యులు కలిసి తలుపు తెరిచేందుకు ప్రయత్నించారని, ఫలితం లేకపోవడంతో వెనుక వైపు ఉన్న కిచెన్ డోర్ నుండి లోనికి ప్రవేశించి, అపస్మారక స్థితిలో ఉన్న కల్పనను ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు.

# జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు పేరు ఖరారు

సమాచారం. నాగబాబును కేబినెట్‌లోకి తీసుకుంటామని గతంలో సీఎం చంద్రబాబు ప్రకటించిన నేపథ్యంలో.. ఆయన ఎమ్మెల్సీగా ఎంపిక కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎమ్మెల్సీగా నాగబాబు పేరు ఖరారు కావడంతో.. మిగతా నాలుగు స్థానాలకు అభ్యర్థులు ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది. ఈ నాలుగు స్థానాలు టీడీపీకే దక్కుతాయా ? లేక బీజేపీకి ఒక స్థానం కేటాయిస్తారా ? అన్నది ఆసక్తికరంగా మారింది. మరోవైపు టీడీపీ నుంచి ఎమ్మెల్సీ స్థానాల కోసం అనేక మంది నేతలు పోటీ పడుతున్నారు. ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే టికెట్ దక్కని నేతలతో పాటు పలువురు ముఖ్యనాయకులకు ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తామని టీడీపీ నాయకత్వం హామీ ఇచ్చింది. దీంతో వారిలో చాలామంది ఇప్పటికే చంద్రబాబు, లోకేష్‌ను కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కంటే ఎక్కువ సెక్యూరిటీని జగన్‌కు కల్పిస్తున్నాం: నారా లోకేశ్

**అమరావతి :** వైసీపీ అధినేత జగన్ కు ఏపీ ప్రభుత్వం సరైన భద్రతను కల్పించడం లేదని ఆ పార్టీ నేతలు విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. కుట్రలో భాగంగానే జగన్ భద్రతను నిర్లక్ష్యం చేశారని ఆరోపిస్తూ, జగన్ కు కేంద్ర బలగాలతో భద్రతను కల్పించాలని కోరుతూ కేంద్ర హోం శాఖకు వైసీపీ నేతలు లేఖ కూడా రాశారు.

ఇదే అంశంపై మంత్రి నారా లోకేశ్ తాజాగా అసెంబ్లీ సమావేశాల్లో స్పందించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కంటే ఎక్కువ భద్రతను జగన్ కు కల్పిస్తున్నామని చెప్పారు. జగన్ కు జెడ్ ప్లస్ కేటగిరీ సెక్యూరిటీని కల్పిస్తున్నామని తెలిపారు. వైసీపీ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం వ్యక్తిగత కక్షలకు వెళ్లడం లేదని లోకేశ్ అన్నారు. ఐదుగురు ఎమ్మెల్యేలను లాగేస్తే చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా కూడా పోతుందని శాసనసభ సాక్షిగా గతంలో జగన్ అన్నారని గుర్తు చేశారు. సంఖ్యాబలం లేకపోతే ప్రతి పక్ష హోదా ఇవ్వడం కుదరదని చెప్పారు. ఎవరు ఎక్కడ ఉండాలో ప్రజలు నిర్ణయిస్తారని అన్నారు. చట్టసభల్లో అర్థవంతమైన చర్చలు జరిగితేనే ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగాన్ని డిస్టర్బ్ చేసి పోయారని విమర్శించారు. గతంలో తాము నిరసన తెలియజేసినప్పుడు బెంచీల వద్దే ఉండి ధర్నా చేశామని... పోడియం వద్దకు రాలేదని గుర్తు చేశారు. ప్రతిపక్ష హోదాకు ఎంత బలం ఉండాలో పార్లమెంట్ 121సీ నిబంధనలో స్పష్టంగా ఉందని అన్నారు.

# దేళ్లు అధికారం ఇస్తే గాడిదలు కాశారా?: వైసీపీపై షర్మిల ఫైర్

పచ్చి అబద్ధాలు చెబుతూ, మసి పూసి మారేడు కాయ చేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. 41.15 మీటర్ల ఎత్తు... రూ.30,436 కోట్ల బడ్జెట్ అంచనాలకు కేంద్రం ఆమోద ముద్ర వేస్తే.... 45.72 మీటర్ల ఎత్తుతో ప్రాజెక్టు కడతామని అసెంబ్లీ వేదికగా కూటమి ప్రభుత్వం చెబుతున్నవి అవాస్తవాలు కాదా? అని షర్మిల ప్రశ్నించారు. ఎత్తు తగ్గింపు విషయం అవాస్తవం అయితే దానిపై కేంద్రంతో ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు.

# బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకలా మాట్లాడుతున్నారు: తీన్మార్ మల్లన్నపై మంత్రి సీతక్క విమర్శలు

**- కులగణనపై అభ్యంతరాలు ఉంటే మండలిలో మాట్లాడవచ్చన్న సీతక్క**

**- బీఆర్ఎస్ చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం చేసినందుకు అభినందించాలని వ్యాఖ్య**


**- కులగణనకు 50 రోజుల సమయమిచ్చామన్న మంత్రి**

**హైదరాబాద్ :** కొంతమంది బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకలై మాట్లాడుతున్నారంటూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై మంత్రి సీతక్క విమర్శలు గుప్పించారు. ఈరోజు తీన్మార్ మల్లన్న మీడియా సమావేశం నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఆయన వ్యాఖ్యలకు సీతక్క కౌంటర్ ఇచ్చారు. కులగణనపై అభ్యంతరాలు ఉండి ఉంటే శాసనమండలిలో మాట్లాడవచ్చని సూచించారు. బీఆర్ఎస్ చేయలేనిది తమ ప్రభుత్వం చేసినందుకు అభినందించాల్సింది పోయి విమర్శించడం సరికాదని ఆమె అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల శ్రమతో అధికారంలోకి వచ్చిందని వ్యాఖ్యానించారు. కులగణనకు 50 రోజుల సమయం ఇచ్చామని తెలిపారు.

# థైరాయిడ్‌తో బాధపడుతున్నారా..? ఈ ఆహారాలను తినండి.. ఎంతో మేలు జరుగుతుంది..!

మన శరీరంలో ఉన్న గ్రంథుల్లో థైరాయిడ్ గ్రంథి కూడా ఒకటి. ఇది గొంతు మీద సీతాకోక చిలుక ఆకారంలో ఉంటుంది. ఇది అనేక విధులను నిర్వహిస్తుంది. శరీర మెటబాలిజంను, ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరిస్తుంది. థైరాయిడ్ పనితీరులో అసమతుల్యతలు ఉంటే తద్వారా శరీరం మొత్తంపై ప్రభావం పడుతుంది. మన శరీర మెటబాలిజం, నిర్మాణం, శక్తి స్థాయిలకు అవసరం అయిన అనేక క్రియలను థైరాయిడ్ నిర్వహిస్తుంది. ఈ క్రమంలోనే శరీరంలో థైరాయిడ్ గ్రంథి పనితీరు కొందరికి మందగిస్తుంది. దీంతో థైరాయిడ్ వచ్చిందని అంటారు. శరీరంలో ఐయోడిన్ స్థాయిలు తగ్గితే థైరాయిడ్ సమస్య వస్తుంది. అందుకనే అయోడిన్ ఉన్న ఉప్పును తీసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. అయితే పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల థైరాయిడ్ పనితీరు మెరుగు పడుతుంది.

**పప్పు దినుసులు, బీన్స్..** పప్పు దినుసులు, బీన్స్‌ను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో అయోడిన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది థైరాయిడ్ పనితీరును మెరుగు పరుస్తుంది. వీటిని రోజువారి ఆహారంలో సలాడ్స్ లేదా సూప్స్‌లో తీసుకోవచ్చు. దీంతో ఆరోగ్యంగా ఉంటారు. అలాగే మీరు తినే ఆహారంలో అయోడైజ్డ్ ఉప్పు ఉండేలా చూసుకోవాలి. ప్రస్తుతం చాలా వరకు కంపెనీలు అయోడైజ్డ్ ఉప్పును తయారు చేస్తున్నాయి. ఉప్పులో కచ్చితంగా అయోడిన్‌ను కలపాలని ఎప్పటి నుంచో ప్రభుత్వం ఆదేశాలు అమలులో ఉన్నాయి. కనుక అన్ని కంపెనీలు అయోడైజ్డ్ సాల్ట్‌ను మాత్రమే తయారు చేస్తున్నాయి. కాబట్టి మీరు వాడుతున్న ఉప్పు అయోడైజ్డ్ సాల్ట్ అవునా, కాదా.. అన్న విషయాన్ని నిర్ధారించుకుని



వాడాలి. అయోడిన్ ఉన్న ఉప్పు వాడితే ఈ పోషక పదార్థ లోపం రాకుండా చూసుకోవచ్చు.

**పాలు, పాల ఉత్పత్తులు..** పాలు, పాల ఉత్పత్తుల్లోనూ అయోడిన్ అధికంగా ఉంటుంది. ముఖ్యంగా చీజ్, పెరుగు, పాలలలో అయోడిన్ ఉంటుంది. వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే శరీరానికి కావల్సినంత అయోడిన్ లభిస్తుంది. ఇది థైరాయిడ్ గ్రంథి పనితీరును మెరుగు పరుస్తుంది. దీంతో అనేక జీవక్రి యలు సాఫీగా నిర్వహించబడతాయి. కోడిగుడ్లలోనూ అయోడిన్ అధికంగానే ఉంటుంది. కోడిగుడ్లలో అయోడిన్‌తోపాటు జింక్, సెలీనియం కూడా అధికంగానే ఉంటాయి. ఇవి థైరాయిడ్ పనితీరును మెరుగు పరుస్తాయి. కోడిగుడ్లను మీరు రోజూ ఉడకబెట్టి తింటే ఎంతో మేలు జరుగుతుంది.

**చేపలు..** చేపల్లో అనేక పోషక పదార్థాలు ఉంటాయి. వీటిలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లతోపాటు అయోడిన్ కూడా అధిక మొత్తంలో ఉంటుంది. దీని వల్ల థైరాయిడ్ పనితీరు మెరుగు పడుతుంది. జీవక్రియలు సరిగ్గా నిర్వహించబడతాయి. బెర్రీ పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా థైరాయిడ్ సమస్య రాకుండా చూసుకోవచ్చు. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్ బెర్రీలు ఇందుకు అద్భుతంగా పనిచేస్తాయి. ఈ బెర్రీ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల థైరాయిడ్ పనితీరు మెరుగవుతుంది. జీవక్రియల వేగం పెరుగుతుంది. థైరాయిడ్ వల్ల వచ్చే అనేక సమస్యలను తగ్గించుకోవచ్చు.

# మాయమైపోతున్నాడు... మనిషి...

పడక పంచుకోమన్నాడో దుర్మార్గపు భర్త. 'ఛీ.. నువ్వు ఓ భర్తవేనా' అని ఛీత్కరించుకున్నందుకు ఆ స్నేహితులతోనే రేప్ చేయించాడు. అక్కడితో ఆగలేదు ఆ దారుణం. ఎలాగూ రేప్ చేశాం కదా అని.. పదేపదే అత్యాచారం చేయడం మొదలుపెట్టారు. అయినా భర్త అడ్డుకోలేదు. చివరికి.. పోలీసుల దగ్గరికెళ్లి రక్షించాలని వేడుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిందీ దారుణం. 5 రూపాయలకు ఫ్యాక్షన్ హత్య జరిగిందని త్రివిక్రమ్ సినిమా తీస్తే.. 5 రూపాయలకు హత్య ఏంటని కొందరు నవ్వుకున్నారు. కాని, గుట్కా కొనుక్కోడానికి 10 రూపాయలు ఇవ్వలేదని కన్నతండ్రినే చంపేశాడో కొడుకు. అది కూడా ఎంత దారుణంగా చంపేశాడో తెలుసా. కత్తితో తండ్రి తల నరికి.. దాన్ని తీసుకుని పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. ఒడిశాలో జరిగిందీ ఘోరం. 70 ఏళ్ల వయసున్న తండ్రిని.. 40 ఏళ్ల వయసున్న కొడుకు 10 రూపాయలు అడగడం, తండ్రి ఇవ్వకపోవడం, ఆవేశం లో తలనరకడం. మనుషులేనా వీళ్లు అనిపిస్తోంది కదా. కొడుకు పుట్టగానే.. వాడే తమను పున్నామ నరకం తప్పిస్తాడని మురిసిపోతారు తల్లిదండ్రులు. ఆ కొడుకే.. కిరాతకంగా కత్తితో పొడుస్తుంటే.. 'చంపకురా అని చేతులెత్తి మొక్కడం' తప్ప ఏం చేయలేకపోతున్నారు. హైదరాబాద్ తెల్లాపూర్‌లో తల్లిని, కుషాయిగూడలో తండ్రిని చంపేసిన ఘటనలు కూడా ఇవే కదా. కన్నకూతురు శరీరాన్ని ఎవరైనా తాకుతున్నారంటేనే రగిలిపోతాడు తండ్రి. అలాంటిది.. కోరిక తీర్చమని హింసించాడు. ఒప్పుకోకపోయే సరికి.. కూతురి నగ్నవీడియోలు తీసి బెదిరించాడు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్న ంలో నమోదైందీ కేసు. ఇవన్నీ.. వింటుంటేనే జుగుప్సాకరంగా, అత్యంత అసహ్యంగా ఉన్నాయి కదా. ఏం చేస్తాం.. లోకం పోకడ అలా మారింది. వావివరసలు మరిచి, కన్నపేగు అంటే అర్థం తెలి యని, ఏడడుగులు వేసిన బంధాన్ని కాదని.. ఇలా పేట్రేగిపోతున్నారు మనుషులు. ఇంతకీ.. మనిషి లో మానవత్వం, ఆత్మీయత, అనురాగాలు కనుమరుగవడానికి కారణాలేంటి? అలాంటి దారుణాలకు దారితీస్తున్న పరిస్థితులేంటి? అలా జరిగిన ఇంకొన్ని సంఘటనల గురించి డిటైల్డ్‌గా చూడండి..



**సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్య..**

ఒక భర్త.. ఉదయాన్ని పొలానికి వెళ్లి, కష్టపడి పనిచేసి, ఇంటికొచ్చాడు. కారణమేంటో తెలీదు గానీ.. ఉన్నట్టుండి కుప్పకూలిపోయాడు. చూస్తే ప్రాణం లేదు. తనతో ఏడడుగులు వేసిన భర్త.. నాతి చరామి అంటూ జీవితాంతం తోడుంటానని హామీ ఇచ్చిన భర్త.. ఇక లేడని తెలియగానే.. ఆ భార్య కూడా చనిపోయింది. ఈ సోమవారం హిందూపురంలో జరిగిందిది. విడదీయరాని అనుబంధం అంటే అదీ. కొన్ని గంటల క్రితం మనమంతా ఓ న్యూస్ చూశాం. 'సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్య' అని. కారణం.. వరకట్న వేధింపులు. పోనీ.. అదేమైనా పెద్దలు కుదిర్చిన సంబంధమా అంటే.. అదేం కాదు. చూపులు, అభిప్రాయాలు కలిసి, ఒకరినొకరు ప్రేమించుకుని, ఇరువైపుల పెద్దలను ఒప్పించి, ఎంతో గ్రాండ్‌గా గోవాలో పెళ్లి చేసుకున్న జంట వారిది. ఇద్దరూ ఉద్యోగస్తులే.

పైగా ప్రేమ పెళ్లి. అయినా.. ఈ కట్నకానుకల గొడవేంటో..! సరే.. వాళ్లిద్దరూ బాగుంటే అదే చాలు అనుకున్న ఆ అమ్మాయి తల్లిదండ్రులు 5 లక్షల నగదు, 15 తులాల బంగారం కూడా పెట్టారు. అయినా సరిపోలేదేమో.. ఇంకా ఇంకా మానసికంగా హింసించే సరికి.. 'ఇక భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నాను' అని లెటర్ రాసి మరీ ఉరేసుకుంది. వికారాబాద్ జిల్లా తోర్‌మామిడి కమలాపురం ప్రాంతానికి చెందిన దేవిక.. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తోంది. అదే కంపెనీలో చేస్తున్న మంచిర్యాలకు చెందిన సతీశ్ చంద్రతో ఏర్పడిన పరిచయం.. ప్రేమగా మారింది. పెద్దలను ఒప్పించి లాస్ట్ ఆగస్ట్‌లో గోవాలో అంగరంగ వైభవంగా పెళ్లి చేసుకున్నారు. దేవిక, సతీశ్ చంద్ర.. రాయదుర్గం పరిధిలోని ప్రశాంతి హిల్స్‌లో కాపురం పెట్టారు. దారుణమైన విషయం ఏంటంటే.. వీళ్లకు పెళ్లై జస్ట్ ఆరు నెలలే అవుతోంది. పెళ్లైన రెండో నెల నుంచే గొడవలు మొదలయ్యాయి. చివరికి వరకట్న వేధింపుల వరకు వెళ్లాయి ఆ గొడవలు. హిందూపురం ఘటనలో భర్తే ప్రాణం అనుకుంది భార్య. ఆయన ప్రాణం పోయిన క్షణమే.. ప్రాణం తీసుకుంది. కాని, రాయదుర్గం ఘటనలో మాత్రం.. ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్తతో జీవితాంతం నడవలేనని చెప్పి ఆత్మహత్య చేసుకుంది.

**భర్త క్రూరత్వం..**

ఎంత క్రూరత్వం ఉంటే కొట్టి మరీ చంపుతారు చెప్పండి. భార్యపై ఉన్న కోపాన్ని తీర్చుకోడానికి ఆ భర్త ఎంతలా కొట్టాడంటే.. ఆ దెబ్బలకు ట్రీట్‌మెంట్ తీసుకుంటుండగానే చనిపో యింది ఆ భార్య. మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎదులాబాద్‌లో జరిగిందీ దారు ణం. భర్త శ్రీనివాస్.. భార్యపై అనుమానంతో చావబాదాడు. ఆమె వయసు 52 సంవత్సరాలు. ఈ వయసులో కూడా అనుమానం ఏంటని అనుమానించొచ్చు. అసలు.. పెళ్లి నాటి నుంచే అనుమానపు శాడిస్ట్ భర్తఅతను. అందుకే, ఇన్నేళ్లుగా కొడుతూనే వచ్చాడని చెబుతున్నారు మృతురాలి బంధువులు.

**ప్రెషర్ కుక్కర్ మర్డర్..**

కనీసం ఓ దశాబ్దం పాటు అందరూ గుర్తుంచుకుని, చర్చించుకునే హత్య.. మీర్‌పేటలో జరిగిన ప్రెషర్ కుక్కర్ మర్డర్. కంచన్‌బాగ్‌లో సెక్యూరిటీ గార్డ్‌గా చేస్తున్న గురుమూర్తి.. భార్య వెంకట మాధవిని దారుణంగా హత్య చేసి, డెడ్‌బాడీని ముక్కలు ముక్కలుగా నరికి, కుక్కర్‌లో ఉడికించాడు. ఆమె ఎముకలను రోట్లో వేసి దంచి పొడిగా చేశాడు. ఎలాంటి ఆనవాళ్లు దొరక్కుం డా వాటిని చెరువులో విసిరేశాడు. భార్యపై అనుమానం, ఎలాగైనా వదిలించు కోవాలన్న ఆలోచనతో చేసిన ఘోరం ఇది. ఈ హత్య చేసిన తీరు విన్నాక.. 'మనిషన్నవాడు ఇంతటి ఘోరం చేయగలడా' అని ఎవరికి వారే ప్రశ్నించు కున్నారు. క్రూరత్వానికి, మనిషిలోని మృగత్వానికి ఏదైనా పేరు పెట్టాలంటే అది గురుమూర్తే అని మాట్లాడుకున్నారు. అంత దారుణమైన హత్య అది.

**కన్నతల్లిని చంపిన కసాయి..**

కన్నతల్లిని చంపుతారాఅండి ఎవరైనా..! మనిషిలో మానవత్వం చచ్చిపో తోందనడానికి ఇంత కన్నా సాక్ష్యం ఇంకేం కావాలి. తాను పుట్టిందే అమ్మ పేగు తెంచుకుని అనే ఇంగిత జ్ఞానం కూడా లేకుండా.. కనిపెంచిన తల్లి అని కూడా చూడకుండా.. కిరాతకంగా పొడిచి మరీ చంపేశాడు. తెల్లాపూర్‌లోని డివినో విల్లాస్‌లో జరిగిందీ ఘోరం. మల్లారెడ్డి, రాధికారెడ్డికి దంపతుల చిన్నకొడుకు.. కార్తీక్‌రెడ్డి. వయసు 26 ఏళ్లు. చిన్నవయసులోనే దారి తప్పి, మద్యం మత్తు పదార్థాలకు బానిసయ్యాడు. కొడుకును ఎలాగైనా మార్చాలనుకున్న ఆ తల్లి.. కోయంబత్తూరులోని రీహాబిలిటేషన్ సెంటర్‌కు కూడా పంపించారు. తన కొడుకు మారాడనుకుని ఇంటికి తెచ్చుకున్నారు. కాని, మనిషిలోని మృగం మాత్రం మారలేదు. కోట్ల విలువైన పొలం తన పేరిట రాయాలని ఒత్తిడి తెచ్చాడు. తల్లిదండ్రులతో గొడవ పడ్డాడు. ఆస్తి పంపకాలు చేయాల్సిందేని ఘర్షణకు దిగాడు. చివరికి.. తల్లిపైనే కత్తితో దాడి చేశాడు. దాదాపు 8సార్లు పొడిచాడు. అడ్డొచ్చిన తండ్రిపైనా దాడి చేయడంతో ఆయన చేతులకు గాయాలు అయ్యాయి. రక్తమోడుతున్న రాధికారెడ్డిని నలగండ్లలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లినా సరే.. ప్రాణం మాత్రం దక్కలేదు.బయటి రుచి కోసం, ఆస్తి కోసం, కట్నం కోసం.. ఆత్మీయులనే చంపేసే వరకు దిగజారిపోయాడు మనిషి. చివరికి పెన్షన్ తీసుకునే వయసుకు దగ్గరైనా సరే భార్యపై అనుమానంతో కొట్టి చంపుతున్నారు. ఇవే కాదు.. కూతుళ్లపై కన్నేస్తున్న తండ్రులు, ఒకరినొకరు చంపుకుంటున్న అన్నదమ్ములు, తండ్రి అని కూడా చూడకుండా నడిరోడ్డుపై కత్తిపోట్లు.. చాలా ఉన్నాయ్ ఇలాంటి ఘటనలు. ఇంతకీ.. మనిషిలోని మృగం ఎందుకు పైకొస్తుంది? ఎలాంటి సందర్భాల్లో ఇలాంటి దారుణాలకు ఒడిగడతారు?

మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు. అని ఓ కవి రాసిన మాటలు అక్షర సత్యాలవుతున్నాయి. అవును నిజమే.. మానవత్వం మంట కలుస్తోంది. బంధాలు, బంధుత్వాలూ మరిచి కొందరు పాశవికంగా ప్రవర్తిస్తున్నారు. క్షణికావేశంలో అయిన వాళ్లనే కడతేర్చుతున్నారు. ఈ మధ్యకాలంలో హైదరాబాద్‌లో ఈ తరహా హత్యలు సర్వసాధారణమయ్యాయి. పట్టపగలే నడిరోడ్డుపైనే దారుణానికి ఒడిగట్టిన సందర్భాలున్నాయి. మేడ్చల్‌లో పట్టపగలే అన్నను తమ్ముడు నరికి చంపిన ఘటన, ఆ తర్వాత కుషాయిగూడలో కన్నతండ్రిని కుమారుడు కడతేర్చిన ఘటన.. అంతకు ముందు ఆస్తి కోసం తాతను మర్డర్ చేసిన మనవడి ఉదంతం.. ఇలా ఒకదానిని మించి మరొకటి ఉలిక్కి పడేలా చేశాయి.



**విశాఖలోనూ దారుణ హత్య ..**

ప్రశాంతకు మారుపేరైన విశాఖలోనూ దారుణ హత్య జరిగింది. లాస్ట్ జనవరిలో.. ఆన్‌లైన్ గేమ్స్ ఆడొద్దని చెప్పినందుకు.. కన్నతల్లినే కొట్టి చంపేశాడో కొడుకు. విశాఖపట్నంలో జరిగిన ఈ దారుణం.. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం అయింది. ఇండియన్ నేవీలో పనిచేస్తున్న ఉద్యోగి కుటుంబం నేవీ క్వార్టర్స్‌లో ఉంటోంది. కుమారుడు అల్కాసింగ్.. ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసయ్యాడు. ఇకపై గేమ్స్ ఆడొద్దని తల్లి మందలించినందుకు.. ఆమెపై కక్షపెంచుకుని, కొట్టి చంపేశాడు.

అసలు.. కొందరు కొడుకులు, కూతుళ్లను చూస్తుంటేనే వణికిపోతున్నారు కొందరు తల్లిదండ్రులు. గుంటూరు జిల్లా తాడేపల్లిలో.. 'మా అబ్బాయి నుంచి మాకు ప్రాణహాని ఉంది' అంటూ పోలీసులకు కంప్లైంట్ ఇచ్చారు పేరెంట్స్. తాడేపల్లి మండలం రాధారంగా నగర్‌కు చెందిన కామినేని శ్రీనివాసరావు, తులసి.. తమ కుమారుడు త్రినాథ్ నుంచి ప్రాణహాని ఉందంటూ డయల్ 100కు కాల్‌చేసి ఫిర్యాదు చేశారు. తనకు పిల్లలు లేకపోయినా.. త్రినాథ్‌ను కొడుకులా పెంచుకున్నానని, కాని, త్రినాథ్, ఆయన భార్య మౌనిక తమను చంపాలనుకుంటున్నారని కంప్లైంట్ చేశారు.

**తండ్రిని చంపిన కొడుకు..**

తండ్రి తాగుడుకు బానిస అయ్యాడని కొడుకే అంతమొందించాడు. అది కూడా.. పట్టపగలు, నడిరోడ్డుపై, అంతా చూస్తుండగా జరిగిన హత్య అది. సికింద్రాబాద్ లాలాపేటకు చెందిన ఆరెల్లి మొగిలి.. అతని కుమారుడు సాయి కుమార్ ఇద్దరూ ప్యాకర్స్ అండ్ మూవర్స్‌లో పని చేస్తుండేవారు. మద్యానికి బానిసైన తండ్రి మొగిలి.. సంపాదించే డబ్బుల్ని తాగుడుకు ఖర్చు పెడుతూ, ఇంట్లో గొడవకు దిగేవాడు. తాగి గొడవ చేయవద్దని కుమారుడు సాయికుమార్ ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోలేదు. దీంతో కుటుంబలోనూ కలహాలు తారస్థాయికి చేరాయి. మానసికంగా వేధిస్తున్న తన తండ్రిని హతమార్చాలకున్న సాయికుమార్.. పక్కా ప్లాన్ ప్రకారం తండ్రిని బైక్‌పై వెంబడించాడు. కుషాయిగూడ బస్ స్టాప్ సమీపంలోకి రాగానే తన వెంట తెచ్చుకున్న కత్తితో పొడిచాడు. ఒకట్రెండుసార్లు కాదు. ఏకంగా 15 సార్లు పొడిచాడు. ఈ ఘటన స్థానికులను ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది.

జస్ట్ అంతకు కొద్ది రోజుల ముందే మేడ్చల్‌లో పట్టపగలే సొంత అన్నను తమ్ముడితోపాటు వరుసకు తమ్ముడయ్యే మరో వ్యక్తి కత్తులతో పొడిచి చంపేశారు. ఉమేష్ అనే వ్యక్తి మద్యం మత్తులో తల్లిని కొట్టి వేధిస్తున్నాడని తన అన్నపై కోపం పెంచుకున్నాడు తమ్ముడు రాకేష్. దీంతాఓ మేడ్చల్‌లో ఉంటున్న మరో తమ్ముడు లక్ష్మణ్‌తో కలిసి రోడ్డుపైనే అన్నతో గొడవ పడ్డారు. తనను చంపడానికే వచ్చారని ఫిక్స్ అయిన ఉమేష్.. వాళ్లిద్దరి నుంచి తప్పించుకుని రోడ్డుపై పరుగులు పెట్టాడు. అయినా సరే.. వెంట తెచ్చుకున్న కత్తులతో నడిరోడ్డుపైనే దాడి చేశారు. ఈ దాడిలో ఉమేష్ అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు.

**ఆస్తి కోసం తాతను చంపేసిన మనవడు..**

హైదరాబాద్‌లో అంతకు ముందు జరిగిన ఓ హత్య.. తెలుగు రాష్ట్రాల్లోనే సెన్సేషన్ అయింది. ఆస్తి కోసం తాతను చంపేసిన మనవడి ఘటన సంచలనం సృష్టించింది. ఉన్నత కుటుంబంలో కూడా ఇలాంటి హత్యలకు మినహాయింపు లేదని ఆ ఒక్క ఘటన చెప్పినట్లయింది. హైదరాబాద్‌లోని ప్రముఖ పారిశ్రామికవేత్త వెలమాటి చంద్రశేఖర జనార్ధనరావును మనవడు కిలారు కీర్తి తేజ దారుణంగా హత్య చేశాడు. తాతను 73సార్లు పొడిచి కడతేర్చాడు. తాత జనార్ధనరావు తనను ప్రతి రోజూ అవమానించేవాడని, ఆ అవమానాలు భరించలేకే చంపేశానని ఇంటరాగేషన్‌లో ఒప్పుకున్నాడు కీర్తితేజ. ముఖ్యంగా తనను బెగ్గర్ అంటూ అవమానించేవాడని చెప్పుకున్నాడు. ఏనాడూ తనను కుటుంబ సభ్యునిగా చూడలేదన్నాడు. చివరికి ఆస్తి కూడా ఇవ్వనని తేల్చి చెప్పడంతో ప్లాన్ ప్రకారమే చంపేసినట్లు ఒప్పుకున్నాడు.

**తెలుగు రాష్ట్రాల్లోనే సంచలనం..**

వరంగల్‌లో డాక్టర్ సుమంత్‌రెడ్డి హత్య గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలిక్కడ. ఎనిమిదేళ్ల క్రితం ప్రేమించి పెళ్లిచేసుకున్నాడు. అదే అతనికి శాపమైందో ఏమో.. ఎనిమిది రోజుల పాటు మృత్యువుతో పోరాడి పోరాడి చనిపోయాడు. ఫిబ్రవరి 20న.. సుమంత్ రెడ్డి వెళ్తున్న కారు ఇండికేటర్‌ను సుత్తితో కొట్టారు. కార్ డ్యామేజ్ అవడంతో సుమంత్ కిందకి దిగాడు. అదే సమయంలో.. శామ్యూల్, రాజ్‌కుమార్ అనే వ్యక్తులు.. అతని తలపై సుత్తితో, ఐరన్ రాడ్లతో తీవ్రంగా కొట్టారు. ఆ దెబ్బలకు చిన్న మెదడు పూర్తిగా దెబ్బతింది. సుమంత్‌లో కదలిక లేకపోవడంతో.. చనిపోయాడనుకుని వదిలేసి వెళ్లిపోయారు నిందితులు.

రక్తపుమడుగులో ఉన్న డాక్టర్ సుమంత్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లారు. అత్యవసర వైద్యం కోసం హైదరాబాద్ తీసుకొచ్చి ట్రీట్‌మెంట్ చేసినా సరే.. ప్రాణం నిలవలేదు. దీనంతటికీ కారణం.. భార్య ఫ్లోరా, ఆమె నెరిపిన వివాహేతర సంబంధం. డాక్టర్ సుమంత్ కాజీపేటలో హాస్పిటల్ నడిపిస్తుంటే.. అతని భార్య ఫ్లోరా మరియా రంగశాయిపేటలో డిగ్రీ కాలేజ్ లెక్చరర్‌గా చేస్తోంది. కాకపోతే.. హాస్పిటల్ ప్రారంభించడానికి ముందు సంగారెడ్డిలో ఓ ఆస్పత్రిలో డాక్టర్‌గా చేసేవారు సుమంత్. ఆ సమయంలో.. సన్నబడడం కోసమని ఓ జిమ్‌లో చేరింది ఫ్లోరా మరియా. అక్కడే మరియాకు శామ్యూల్ అనే వ్యక్తికి పరిచయం ఏర్పడి, వివాహేతర సంబంధానికి దారితీసింది.

సుమంత్‌కు విషయం తెలిసి మందలించినా.. ఆమె ప్రవర్తన మార్చుకోలేదు. చివరికి.. అడ్డుతొలగించుకుంటే తప్ప వివాహేతర సంబంధం కొనసాగదని డిసైడ్ అయిన మరియా.. ప్రియుడు శామ్యూల్, ఏఆర్ కానిస్టేబుల్ అయిన అతని స్నేహితుడు రాజ్‌కుమార్‌ను పురమాయించింది. తన భర్తను ఎక్కడ, ఎప్పుడు చంపాలో ప్లానింగ్ కూడా ఇచ్చింది. ఫస్ట్ అటెంప్ట్‌లో రోడ్ యాక్సిడెంట్‌గా చూపించేందుకు ప్రయత్నించినా అది కుదరలేదు. సెకండ్ అటెంప్ట్‌లో.. చుట్టుపక్కల సీసీకెమెరాలు లేని ఏరియా చూపించి హత్య చేయించింది. అలా.. కాజీపేట నుంచి భట్టుపల్లి బైపాస్ రోడ్‌లో సుమంత్‌రెడ్డి వెళ్తుండగా.. ఆయన కారును అడ్డగించి, అటాక్ చేశారు. చివరికి.. తీవ్ర గాయలతో, ప్రాణాలతో పోరాడి చనిపోయాడు డాక్టర్ సుమంత్‌రెడ్డి. మొత్తానికి కుటుంబ సభ్యుల మధ్య ఉన్న కలతలు, కలహాలు, అనుమానాలు, బయటివారి పట్ల వ్యామోహాల కారణంగా.. అయినవారని, ఆత్మీయులని, కట్టుకున్నవాళ్లని కూడా చూడకుండా కడతేరుస్తున్నారు. వీటన్నిటికీ కారణం.. మానవ సంబంధాలు దెబ్బతినడమే అంటున్నారు మానసిక వైద్య నిపుణులు. ఆస్తులు, అనుమానాలు, ఆర్థిక లావాదేవీలు, ఇతరత్రా సమస్యల పరిష్కారం చేసుకున్నప్పుడే ఇలాంటి వాటికి చెక్ పడుతుందని చెబుతున్నారు.

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వినతి పత్రం అందించిన సీతారాంపేట్ జర్నలిస్టులు

**- టియుడబ్ల్యూజె 143 నియోజకవర్గ అధ్యక్షుడు సురమోని సత్యనారాయణ,.**



**ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 5 :** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని హైదరాబాద్ తిరుమల హిల్స్ తన నివాసంలో బుధవారం ఇబ్రహీంపట్నం టియుడబ్ల్యూజే 143 అధ్యక్షుడు సూరమోని సత్యనారాయణతో కలసి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ సీతారాంపేట్ జర్నలిస్ట్ కాలనీ సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు. దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించినట్లు ఎమ్మెల్యే గత వారం రోజుల క్రితమే జర్నలిస్టు కాలనీ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే లెటర్ పై సంతకం చేసినా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్ మాత్రం కాలయాపన చేస్తున్నారని జర్నలిస్టులు ఎమ్మెల్యేకు విన్నవించగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ కు చరవాణి ద్వారా వెంటనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు చీమల కృష్ణ యాదవ్, హనుమంతు సుదర్శన్, చెరుకూరి మల్లేష్, పాండురంగారెడ్డి, (మీనాక్షి)సొప్పరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీవీకి గుంటూరు సీఐడీ అధికారుల నోటీసులు



**సూర్య టుడే డెస్క్ :** ప్రముఖ డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మకు మరోసారి గుంటూరు సీఐడీ అధికారులు నోటీసులు ఇచ్చారు. 2019లో ఆయన తీసిన 'కమ్మ రాజ్యంలో కడప రెడ్లు' సినిమాపై అనకాపల్లి, మంగళగిరి, ఒంగోలులో నమోదైన కేసులపై విచారణకు రావలాని సీఐడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. 'కమ్మ రాజ్యంలో కడప రెడ్లు' సినిమా కేసుకు సంబంధించి సీఐడీ అధికారులు విచారించనున్నారు. ఈ కేసులో గతంలో జారీ అయిన నోటీసులపై తెలంగాణ హైకోర్టులో వర్మ పిటిషన్ వేశారు. కేసు ట్రయల్ కొనసాగుతుండగానే ఆర్జీవీకి సీఐడీ నుంచి మరోసారి నోటీసులు అందాయి.

## నూతన పట్టు వస్త్రాలంకణ కార్యక్రమంలో కంకణాల వెంకట్ రెడ్డి



**చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 5 :** చింతపల్లి మండలం కేంద్రంలోని సాయి సుమంగళి గార్డేన్స్ లో జరిగిన వర్కాల గ్రామానికి చెందిన గండికోట చంద్రశేఖర్ రజిత కుమార్తెలు మనస్విని,కోమలి, కుమారుడు దేవాన్ష్ కు నూతన పట్టు వస్త్రాలంకణ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై చిరంజీవులను ఆశీర్వాదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జెల్ల యాదగిరి,సిమర్ల శ్రీను యాదవ్, వింజమూరి కళ్యాణ్,కదారి జంగయ్య,యాదయ్య, బాబన్న,తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలి మహాసభల కరపత్రం విడుదల

**చండూర్ మార్చి 5 (సూర్య టుడే):** 17వ అఖిలభారత పద్మశాలి మహాసభలు, 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలు ఈనెల 9న జరుగునున్నాయి. దీనికి సంబంధించిన కరపత్రాలను బుధవారం విడుదల చేశారు. ప్రతీ పద్మశాలి బిడ్డ పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చండూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గుర్రం బిక్షమయ్య, కోమటి వీరేశం, గుంటి వెంకటేశం, రావిరాల నగేష్,గంజి శ్రీనివాసులు,పులిపాటి గోపయ్య, గుర్రం అంజయ్య, ఏలె సుధాకర్, గానుగు హనుమంతు, తిరందాసు శ్రీనివాసులు, రాపోలు వెంకటేశం, జూలూరి వెంకటేశం, గంజి గంగాధర్, తిరందాసు భాస్కర్, కర్నాటి రవి, కర్నాటి వేణు, చెరిపెల్లి వెంకటేశం, ముస్లిం గణేశ, జెల్ల నాగరాజు, గుర్రం విష్ణుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో మరో తెలుగు విద్యార్థి మృతి



**కేశంపేట, సూర్య టుడే:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల కేంద్రానికి చెందిన గంప ప్రవీణ్ (27) అమెరికాలో ఎంఎస్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. మిల్వాంకివి స్కాన్సిన్ సిటీలో నివాసం ఉంటూ ఓ స్టార్ హెూటల్‌లో పార్ట్ టైం జాబ్ చేస్తున్నాడు. ఇంటికి దగ్గర్లోని బీచ్ వద్ద దుండగుడు గన్‌తో కాల్పులు జరపడంతో.. ప్రవీణ్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. బుధవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగిందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

## రేపు తెలంగాణ కేబినెట్ భేటీ



**సూర్య టుడే డెస్క్ :** సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం తెలంగాణ మంత్రివర్గ సమావేశం కానుంది. మధ్యాహ్నం రెండు గంటలకు సచివాలయం వేదికగా కేబినెట్ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో బడ్జెట్ సమావేశాల నిర్వహణ, బీసీ రిజర్వేషన్ లు, ఎస్సి వర్గీకరణతో పాటు అసెంబ్లీ ముందు పెట్టాల్సిన పలు బిల్లులపై చర్చించనున్నారు. బీసీ రిజర్వేషన్‌ల సాధనకు కేంద్రంపై ఎలా ఒత్తిడి పెంచాలన్న వ్యూహంపై తెలంగాణ కేబినెట్ చర్చించనుంది

# ఎలిమినేడులో వెంకటరామయ్య విద్య, వైద్య సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు






**ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 5 :** మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో జే. వెంకటరామయ్య విద్య, వైద్య సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును బుధవారం జేవియర్ మేనేజింగ్ డైరెక్టర్ రాములు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు పోలీసు వ్యవస్థ యువజన సంఘాలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఏసీపిరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి లు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని గ్రామానికి పాఠశాల ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని, ఆరోగ్య సూత్రాలు సరైన దిశలో పాటిస్తే వైద్యంతో పని ఉండదని సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు జీ వెంకటరామయ్య విద్య వైద్య సంస్థ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష రాసేందుకు అవసరమయ్యే సామాగ్రిని గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంకాల శేఖర్ రెడ్డి ఎన్ ఎం ఎం ఎస్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అధికారులు, నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలి..

- కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలి..
- సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్..



**జహీరబాద్-సూర్య టుడే :** ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలని, పెర్మనెంట్ చేయాలని సి ఐ టి యూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ కార్మికులకు ఇవ్వాల్సిన జీతాలు కూడా ఇవ్వకుండా కాంట్రాక్టర్లు కార్మికుల జీతాలలో కట్ చేస్తున్నారని ఫిర్యాదులు చేసినా పట్టించుకోకుండా వ్యవహరిస్తూ, వస్తున్న జీతాలు సరిపోక అనేకఅవస్థలు పడుతున్నా జీతాలు పెంచకుండా చోద్యం చూస్తుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయలని డిమాండ్ చేశారు. లేనట్లయితే ఆందోళన తీవ్రతరం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎలీషా, నాయకులు అనిల్, జాఫర్, తదితరులున్నారు.

## ప్రభుత్వం ఇండ్ల స్థలాలకు ఇచ్చిన భూమిని వెంటనే పట్టాలున్న లబ్ధిదారులకు అప్పగించాలి

- సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి



**నాంపల్లి -సూర్య టుడే :** రాష్ట్ర చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న 1999 లో ప్రభుత్వ భూమిని సేకరించి ఇండ్ల పట్టాలు పంపిణీ చేసి ఇండ్ల స్థలాలు అప్పగించిందన్నారు. ఇంటి స్థలాల పట్టాలు ఇచ్చి 25 సంవత్సరాల అయ్యింది ఇంటి స్థలాల కోసం కేటాయించిన భూమి లో గత ప్రభుత్వం అట్టి భూమిలో రైతు వేదిక,పల్లె ప్రకృతి వనము కట్టి పేదలకు అన్యాయం చేసిందని అన్నారు. నాంపల్లి మండలం గట్లమల్లేపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 6,7, లో 1999 సంవత్సరం లో కేటాయించిన పేదల ఇంటి స్థలాల కోసం కొనుగోలు చేసిన ఇండ్ల స్థలాల భూమిని పరిశీలించారు.

ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ గతంలో 82 మంది పేదలకు పంపిణి చేసిన ఇండ్ల స్థలము భూమిని అప్పగించాలని డిమాండ్ చేశారు.

లేని పక్షంలో అట్టి భూమిలో గుడిసెలు వేయించి పేదలతో నివాసముండే విధంగా పోరాడుతామని చెప్పి పిలుపునిచ్చారు. పేదలు ఇండ్ల స్థలాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అయినా ఎన్నికల్లో వాగ్దానం చేయడం తప్ప అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. గతంలో ఈ 6,7, సర్వే నెంబర్లు ఉన్న నాలుగు ఎకరాల ఇంటి స్థలాల భూమిని కొంతమంది భూస్వాములు ఆక్రమించాలని చూసినప్పుడు సిపిఎం పార్టీ ముందుండి పోరాడి పోరాడిందని అన్నారు.ఇది అర్హులైన నిరుపేదలకు కేటాయించి ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పలుమార్లు ఎమ్మార్వో,దేవరకొండ ఆర్డిఓ, కలెక్టర్, పలుమార్లు వినతి పత్రాలు ధర్నాలు చేసిన ఫలితం లేకుండా పోయిందని అన్నారు ఇప్పటికైనా జిల్లలో అనేక గ్రామాలలో ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసిందని, కొంత ప్రభుత్వ భూమిని సేకరించి పేదలకు పంపిణి చేసినప్పటికి నేటికీ పేదలకు అప్పగించక పోవడం అన్యాయం అన్నారు ఈ నెల అంతా ప్రజా సమస్యలపై సర్వేలు నిర్వహించి మండల కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేయనున్నట్లు అయిన తెలిపారు.

ఈనెల 28వ తేదీన కలెక్టరేట్ ముందు మహాధర్నా నిర్వహించనున్నట్లు అధిక సంఖ్యలో పేదలు పాల్గొని తమ డిమాండ్ నెరవేర్చవరకు పోరాడాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, గడ్డం గురుమూర్తి,జడ వెంకటయ్య ఇరిగి శీను కురుపాటి నిరంజన్ జడ లింగయ్య గడ్డం వెల్లే తుర్పాటి సైదులు కోటేష్ శంకర్ పర్వతాలు ధనమ్మ శ్రీశైలం యాదయ్య పద్మ తదితరులు పాల్గొన్నారు.

## హలో పద్మశాలి ఛలో హైదరాబాద్

# పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం



**చండూర్ మార్చి 5 (సూర్య టుడే):** మార్చ్ 9 ఉదయం 10:00 గంటలకు హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో నిర్వహించబోయే పద్మశాలి మహాసభలను పద్మశాలి కుల బంధవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం రోజు గట్టుప్పల్ మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గట్టుప్పల్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు నామని జగన్నాధం, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు పున్న కిషోర్, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు తిరందాసు రాములు, సహాయ కార్యదర్శి నామని బుచ్చయ్య, కార్యవర్గ సభ్యులు చెరుపల్లి సత్తయ్య, చిలుకూరి అంజయ్య, అందే రాము, నామని స్వామి, మసనం అంజయ్య, చెరుపల్లి మల్లయ్య పాల్గొన్నారు.

# శ్రీ బండ మల్లన్న కళ్యాణానికి అందరూ ఆహ్వానితులే

**- కళ్యాణ మహోత్సవాలకు, రూ.1 లక్ష 30వేలు, అన్నదానానికి అదనపు ఖర్చులు భరిస్తున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుగుంట్ల నవీన్ కుమార్ గౌడ్**



**(నందిగామ సూర్య టుడే మార్చ్ 5 ) :** నందిగామ మండలం మామిడిపల్లి గ్రామంలో ఈనెల 6 తేదీ నుండి 10 తేదీ వరకు పూజారి విజయకుమార్ ఆధ్వర్యంలో జరిగే శ్రీ బండ మల్లన్న జాతర మహోత్సవాలను విజయవంతం చేయాలని మామిడిపల్లి గ్రామస్తులు తెలిపారు. 6తేదిన రేణుక ఎల్లమ్మ మాత కళ్యాణం, 9వ తేదీ శ్రీ మల్లన్న స్వామి కళ్యాణం జరగనుందన్నారు. ఈ కళ్యాణ మహోత్సవాలకు, మామిడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుగుంట్ల నవీన్ కుమార్ గౌడ్ రూ.1 లక్ష 30వేలు గ్రామ పెద్దలకు బుధవారం అందజేశారు అంతేకాకుండా కళ్యాణ వేడుకల్లో రెండు రోజులపాటు జరిగే అన్నదానం పూర్తి ఖర్చులు భరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, గంగ్యాడ లక్ష్మారెడ్డి, చల్ల వెంకట్ రెడ్డి, మూల మల్లారెడ్డి, నరసింహ చారి, పి శ్రీనివాసరెడ్డి, ఎం నర్సింలు, కే శ్రీనివాస్, పి బాల్ రెడ్డి, వడ్ల శ్రీనివాస్ చారి, రామచందర్, పాకనాటి చిన్నారెడ్డి, సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పని, మడమ తిప్పని నేత ఎమ్మెల్యే శంకర్"

**- బండోని గూడ నుండి మద్దూరు శివారు వరకు సిసి రోడ్డు నిర్మాణం**
**- మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ కాంగ్రెస్ నాయకుడు పసుల బుచ్చయ్య కితాబులి**



**నందిగామ -సూర్య టుడే :** మాట తప్పని మడిమతిప్పని నాయకుడు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అని ప్రజల భావాలను అర్థం చేసుకొని వారి మనోభావాలకనుగుణంగా అభివృద్ధి పనులు చేసేవాడే నిజమైన లీడర్ అని "దట్ ఈజ్ ఎమ్మెల్యే శంకర్" అంటూ కొత్తూరు నందిగామ ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్ అన్నారు. నందిగామ మండలంలోని బండోలిగూడ నుండి మద్దూరు వరకు సిసి రోడ్డు పనులను అత్యంత వేగవంతంగా నిర్మించి రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఆయా గ్రామాల ప్రజల తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కసి పట్టుదల ఎంతో శ్రమతో కూడుకున్న వ్యవహారాలను తేలిగ్గా చేసిపెడుతూ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. పక్కనే మద్దూరు వద్ద మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఫామ్ హౌస్ కోసం గతంలో ఈ నియోజకవర్గ నుండి ఎంతో మట్టిని అక్రమంగా తరలించుకు వెళ్లి భోగభాగ్యాలను అనుభవిస్తున్న సదరు మాజీ మంత్రి ఏనాడు ఈ రోడ్డు గురించి పట్టించుకోలేదని, తన ఫామ్ హౌస్ పై ఉన్న శ్రద్ధ గ్రామస్తులపై ప్రజల సౌకర్యాలపై లేకపోవడం శోచనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజల బాధలను అర్థం చేసుకోలేని వారు ఎన్నటికీ నిజమైన లీడర్లు కాలేరని మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ స్పష్టం చేశారు. తమ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంతో చొరవతో కసి పట్టుదలతో ఈ రోడ్డును పట్టువదలని విక్రమార్కుడిలా నిర్మించి ప్రగతికి బాటలు వేశారని ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం నూతన సిసి రోడ్డును మాజీ బీపీ శివశంకర్ గౌడ్ మాజీ ఎంపీటీసీ జుట్టు శ్రీశైలం కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బాల గూడెం రాజు బండ శ్రీశైలం బకోల యాదయ్య రాఘవేందర్ గుండాల వేణుగోపాల్ చందు పసుల పాండు విద్యాసాగర్ తదితర గ్రామస్తులు రోడ్డును పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు..

## గాంధీభవన్‌లో ఆశావాహుల సందడి



**హైదరాబాద్, సూర్య టుడే :** గాంధీ భవన్లో ఆశావాహుల హడావిడి ఎక్కువైంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ నోటిఫికేషన్ విడుదలవడంతో ఎమ్మెల్సీ అవకాశం తమకి ఇవ్వాలని పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌కి అర్జీ పెట్టుకుంటున్నారు. తమ ప్రాంత ఎమ్మెల్యేలు, మద్దతుదారులతో గాంధీ భవన్ చేరుకుంటున్నారు. దొమ్మటి సాంబయ్యకి ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, ఎమ్మెల్యే నాగరాజు, గండ్ర సత్యనారాయణ తదితరులు వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చారు. ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వాలని పీసీసీ చీఫ్‌కి కార్పొరేషన్ చైర్మన్ జర్పేటి జైపాల్, గాలి అనిల్ కుమార్ వినతిపత్రం ఇచ్చారు.

## పార్టీ నుంచి సస్పెండ్ చేసినా బీసీ ఉద్యమం ఆగదు- తీన్మార్ మల్లన్న



**హైదరాబాద్, సూర్య టుడే :** తనను కాంగ్రెస్ నుంచి బహిష్కరించినంత మాత్రాన బీసీ ఉద్యమం ఆగదని తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు. హైదరాబాద్ సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి తనను కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించినంత మాత్రాన బీసీ ఉద్యమం ఆగదని చెప్పారు. బీసీ కుల గణన తప్పు అని.. ఆ చిత్తు కాగితాన్ని తగలబెట్టడం తప్పా అని ప్రశ్నించారు. కుల గణన దేశానికి ఆదర్శంగా ఉండాలి.. రాహుల్ గాంధీ తలెత్తుకుని తిరగాలని ఆశించానని చెప్పారు. కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా చేశారని గుర్తు చేశరు. నూటికి నూరుశాతం సర్వే చేస్తే అది దేశానికి ఆదర్శం అవుతుందని తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన - మాజీ ఎమ్ పీ పీ తోకల వెంకన్న



**చండూర్ మార్చి 5 (సూర్య టుడే) :** బుధవారం రోజు చండూరు మున్సిపాలిటీ 10వ వార్డ్ కి చెందిన భూతరాజు మల్లయ్య అకస్మాత్తుగా మరణించారు అట్టి పార్థివ దేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి నిరుపేద అయినా మల్లయ్య కుటుంబానికి,తక్షణ ఆర్థిక సాయంగా 10,000 రూపాయలు అందజేసిన చండూర్ మాజీ ఎమ్ పీ పీ తోకల వెంకన్న. వారితో నాగిళ్ళ వెంకటయ్య, సంగెపు కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కనులపండుగగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం



**చండూరు మార్చి 5 (సూర్య టుడే):** చండూరు జాతర ఉత్సవాలలో భాగంగా మంగళవారం రోజు రాత్రి శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయ కళ్యాణ మండపం వద్ద పార్వతీ,పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి,అమ్మవార్ల కళ్యాణాన్ని తిలకించడానికి, వయోవృద్ధులు, చిన్నారులు, పుర ప్రముఖులు, యువతీ యువకులు, ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

కళ్యాణ మహోత్సవ సమయంలో దేవాలయ ప్రాంగణమంతా జనసంద్రంగా మారింది. అనంతరం అన్నప్రసాద వితరణ గావించారు. ఇందుకు సహకరించిన వారందరికీ ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రావిరాల నగేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## షాద్ నగర్ బైపాస్‌లో గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో శంకర్ నాయక్ మృతి..?



**షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 5) :** ఫరూక్ నగర్ మండలం కడియాల కుంట తండా గ్రామపంచాయతీ పరిధిలోని తిమ్మాజి పల్లి తండాకు చెందిన శంకర్ నాయక్ బైపాస్ షాద్ నగర్ రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన, శంకర్ నాయక్. ఢీ కొట్టిన వాహనం పరారైనట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఏది ఏమైనా ఈ బైపాస్ రోడ్డులో ఇంకా ఎంతమంది రైతులు, యువకులు ప్రాణాలు పోతావోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పూర్తి వివరాలు పోలీస్ విచారణలో తెలియవలసి ఉన్నది.

## ఎడిటోరియల్

# చెప్పేదొకటి... చేసేదొకటి..!

కేంద్రానికి అరాచక సంఘపరివార్ మూకలకు మధ్య చెరిగిపోతున్న గీత సమాజంలో మతపరంగా చీలికలు తీసుకువచ్చి, తద్వారా రాజకీయ ఫలితాలు రాబట్టుకోవాలన్నదే ఆర్‌ఎస్‌ఎస్ - బిజెపి ఉద్దేశపూరిత కుట్రగా వుంది. ఎన్నికలు సమీపిస్తున్నందున, ఇటువంటి కార్యకలాపాలు మరింత వేగం పుంజుకుంటున్నాయి. ప్రభుత్వ అధికారాలను ఉపయోగించి, వారు పాలనా యంత్రాంగం లోని వివిధ విభాగాలు, అధికారుల ద్వారా తమ సైద్ధాంతిక ప్రభావాన్ని విస్తరిస్తున్నారు. తమ ప్రయోజనాలకు వారిని విధేయులుగా వుండేలా చేస్తున్నారు. ప్రపంచ దేశాల ప్రజలను ఆకర్షించడానికి ప్రజాస్వామ్యంపై, సహనంపై ప్రధాని చేసే వ్యాఖ్యలు, మైనారిటీలపై జరిగే ఈ దాడులను కప్పిపుచ్చలేవు. ఇటీవల అమెరికాలో పర్యటన సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోడీ, కులం, మతం, వర్గం, వయస్సు లేదా భౌగోళిక ప్రాంతాల ప్రాతిపదికన భారతదేశంలో వివక్ష లేదని చెప్పుకొచ్చారు. కానీ అవన్నీ తప్పని ఆ వెంటనే రుజువైపోయింది. ఈద్ సందర్భంగా మైనారిటీలపై వరుసగా దాడులు, అటువంటి దాడులకు పాల్పడిన వారికి బహిరంగంగా లేదా రహస్యంగా ప్రభుత్వం రక్షణ కల్పించడం చూస్తుంటే, బిజెపి ప్రభుత్వం చెప్పే మాటలకు, చేతలకు అస్సలు పొంతన లేకపోవడం కనిపిస్తోంది. జూన్ 24న ప్రధాని ఈ వ్యాఖ్యలు చేసి 24 గంటలు కూడా గడవక ముందే, కాశ్మీర్ లోని పుల్వామా జిల్లా లోని జాదూరా గ్రామంలో గల మసీదులోకి భారత సైన్యానికి చెందిన ఒక మేజర్ నేతృత్వంలో సైనికులు ప్రవేశించారు. అక్కడున్న వారిచేత బలవంతంగా 'జై శ్రీరాం' అంటూ నినాదాలు చేయించారు. అదే గ్రామంలోని అతి పెద్ద జామియా మసీదును కూడా వారు ధ్వంసం చేశారని ఆరోపణలు వచ్చాయి. తద్వారా మత స్వేచ్ఛ హక్కును వారు అణచివేశారు. సైన్యం వంటి లౌకికవాద సంస్థ లౌకికవాద భావజాలంతో సంబంధం లేకుండా, ఇటువంటి పక్షపాత ధోరణితో వ్యవహరించడం, రాజ్యాంగాన్ని ఉల్లంఘించడం చూస్తుంటే... ప్రస్తుత ప్రభుత్వ నేతృత్వంలో ప్రభుత్వ సంస్థల తీరుతెన్నులెలా వున్నదీ స్పష్టంగా అర్థమౌతోంది. అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా విమర్శలు చేసిన నేపథ్యంలో మోడీని సమర్థించడంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఒకవైపు బిజీగా వున్నారు. మరోపక్క ముంబయికి 150 కిలోమీటర్ల దూరంలో జూన్ 25న గొడ్డు మాంసం తీసుకెళుతున్నాడన్న కారణంతో ఒక యువకుడిని కొట్టి చంపడం ప్రభుత్వం పాటించే సంయమన విధానాలకు ప్రత్యక్ష సాక్షిగా వుంది. ముంబయి-నాసిక్ ప్రాంతాల మధ్య కేవలం 15 రోజుల వ్యవధిలో ఇటువంటి ఘటన జరగడం ఇది రెండవసారి. రెండు కేసుల్లోనూ దాడికి గురైంది పసమందా ముస్లింలే. ఈ రెండు ఘటనలు ఆర్‌ఎస్‌ఎస్-బిజెపి ద్వంద్వ ప్రవృత్తిని తేటతెల్లం చేస్తున్నాయి. కానీ పసమందా ముస్లింల ప్రయోజనాల కోసం పనిచేస్తున్నది తానేనని చెప్పుకోవడానికి, చూపించుకోవడానికి ఆర్‌ఎస్‌ఎస్-బిజెపి పోటీపడుతున్నాయి. ఈ రెండు సంఘటనల్లోనూ బాధితులు రోజువారీ కూలీలు, నిరుపేద కుటుంబాలకు చెందినవారు. వీరు మాంసం, కూరగాయలు రవాణా చేస్తూ బతుకీడుస్తారు. గో రక్షకులుగా చెప్పుకునే పది, పదిహేను మంది గూండాలు వీరిపై దాడి చేశారు. రాష్ట్రీయ బజరంగ్ దళ్ నేతృత్వంలో వీరు పనిచేస్తారు. జంతువుల పట్ల క్రూరంగా వ్యవహరించడాన్ని నివారించే చట్టం కింద బాధితులపై మహారాష్ట్ర పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. అయితే ఇక్కడ వారు జంతువులను రవాణా చేయడంలేదన్నది వాస్తవం. ప్రభుత్వ యంత్రాంగంపైన, మత వివక్షను మరింత పెంచడంపైన సంఘ పరివార్ భావజాల ప్రభావం ఎలా వుంటుందో చెప్పడానికి మరో ఉదాహరణగా దీనిని చెప్పుకోవచ్చు. షిండే-ఫడ్నవిస్ ప్రభుత్వ హయాంలో, ఈ గోరక్షక ముఠాలు బరితెగిస్తున్నాయి. దాడులకు పాల్పడే గోరక్షకులు హంతకుల అవతారమెత్తారు. మహారాష్ట్రలో ఇలా జరగడమిదే ప్రథమం. రెండో సంఘటన జరిగిన రెండు రోజుల తర్వాత, మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ పోలీసులకు హుకుం జారీ చేసే వరకూ వెళ్లారు (అసలు ఆయనకు ఇలా ఆదేశాలు చేయడానికి అధికారమే లేదు). తప్పుడు ఆరోపణలపై గోరక్షకులను వేధించవద్దని ఆయన పోలీసులకు సూచించారు. ఇది విచారకరం. గో రక్షకుల వెనుక వీరి మద్దతు ఎలా వుందన్నది ఈ సంఘటనతో స్పష్టమవుతున్నది. వారిని కాపాడడం కోసం చివరకు తమ రాజ్యాంగ పదవులను కూడా దుర్వినియోగపరుస్తున్నారుదేశవ్యాప్తంగా మైనారిటీలను ఇలా వేధించడం, కొట్టి చంపడం వంటి ఘటనలు జరుగుతున్న తీరు ఆందోళనకరం. మహారాష్ట్రలో ఈ సంఘటన జరిగిన కొద్ది రోజుల తర్వాత, బీహార్ లోని సరాన్ జిల్లాలో ఈద్ సందర్భంగా మరో దాడి జరిగింది. ఇక్కడ బాధితుడు 55 ఏళ్ళ వికలాంగుడైన ముస్లిం డ్రైవర్. సమీపంలోని ఫ్యాక్టరీకి జంతువుల ఎముకలను తీసుకెళుతుంటే ఆ డ్రైవర్‌ను కొట్టి చంపేశారు. మందులు తయారుచేసే ఫ్యాక్టరీలో ఉపయోగించడానికి ఈ ఎముకలను తీసుకెళుతున్నారు. ఈ ఫ్యాక్టరీ గత 50 ఏళ్ళుగా నడుస్తోంది్యంగా చేసుకుని, వాటిని మూసేయించేలా ఒత్తిడి తీసుకువచ్చారు. ఆ తర్వాత, మిగిలిన ముస్లింలను కూడా వెంటాడసాగారు. ఈద్ సందర్భంగా ఒకచోట గుమికూడి, నమాజ్‌లు చేయవద్దని, చివరకు వారి ఇళ్లలో కూడా చేయకూడదని విశ్వహిందూ పరిషత్, ముస్లింలను ఆదేశించింది. ఫలితంగా, ముస్లింలందరూ పురోలా, బార్కోట్ పట్టణాలకు దూరంగా దాదాపు 40 కిలోమీటర్ల దూరంలో గల అడవుల్లో పండగ రోజున నమాజ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# ఏకరూపత వర్సెస్ సమాన హక్కులు



ఉమ్మడి పౌర స్మృతిని రుద్దేందుకు చేసిన ప్రయత్నాన్ని 21వ లా కమిషన్ తిరస్కరించిన తర్వాత, ఎలాంటి కారణాలు లేకుండానే, మరోసారి ఈ అంశాన్ని పరిశీలించాలంటూ జస్టిస్ రీతూ రాజ్ అవస్థి నేతృత్వంలో 22వ లా కమిషన్‌ను ఏర్పాటు చేశారు. దాంతో మరోసారి అభిప్రాయాలు తెలియచేయాల్సిందిగా కోరారు. ఇదంతా కేవలం ప్రజల సమయాన్ని, ధనాన్ని వృధా చేయడమే. కమిషన్‌ను తన స్వంత విధుల నుండి, ప్రాధాన్యతల నుండి పక్కకు మళ్ళించడమే. అయితే మోడీ ప్రభుత్వ హయాంలో, ఈ అసంబద్ధత కూడా సాధ్యమే. ఇక్కడ మహిళల హక్కులకు సంబంధించి చర్యలు తీసుకోవాలన్నది వారి ఎజెండా కాదని, సమాజంలో చీలిక తెచ్చేందుకుగాను ఎన్నికల ఎజెండాతో ముందుకెళ్ళడానికే ఇదంతా అన్నది సుస్పష్టం.మహిళల హక్కుల కోసం సాగిన సంఘ సంస్కరణల ఉద్యమాలు చారిత్రాత్మకంగా పురుషుల ప్రత్యేక హక్కు ఏకరూపతపై పోరాడాయి. ఈ దిశగా పడిన ప్రతి అడుగుకూ నిర్దిష్టమైన సామాజిక, ఆర్థిక, రాజకీయ నేపథ్యం వుంది. భారతదేశంలో, అదీ మన స్వాతంత్ర్యం లభించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంలో, మహిళల హక్కులు చాలావరకు మెరుగైనప్పటికీ, ఆ హక్కులకు సంబంధించిన చట్టపరమైన చట్రపరిధి ఇప్పటికీ ఇంకా వివక్షలు, పక్షపాతాలు, సాంస్కృతిక భేదాభిప్రాయాలతో మగ్గుతోంది. ఇంకా జరగాల్సింది చాలా వుందనడంలో కొంచెం కూడా సందేహ పడాల్సిన అవసరం లేదు. అయితే, 2023వ సంవత్సరంలో భారత్‌లో ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఏది ఉత్తమమైన మార్గం అన్నది ప్రశ్న. ఒక దేశం, ఒక చట్టం అన్న నినాదంతో ఉమ్మడి పౌర స్మృతి (యుసిసి)ని అమలు చేయాలని మోడీ ప్రభుత్వం భావిస్తోంది. భారతదేశ పరిస్థితుల్లో ఒకే చట్టమంటే లింగ న్యాయంతో సమానం కాదు. అన్ని కమ్యూనిటీలకు చెందిన మహిళలకూ సమాన హక్కులు సాధించాలన్న లక్ష్యాన్ని చేరేందుకు రెండంచెల వ్యూహాన్ని సిపిఎం సమర్ధిస్తోంది. అన్ని కమ్యూనిటీలకు చెందిన మహిళలకూ వర్తించే ప్రస్తుతమున్న లౌకిక చట్టాలను బలోపేతం చేసి, విస్తరించాలన్నది మొదటి వ్యూహం. అన్ని కమ్యూనిటీల స్త్రీ, పురుషుల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి, ఆయా కమ్యూనిటీల పర్సనల్, సాంప్రదాయ చట్టాల్లో సంస్కరణల దిశగా ఉద్యమించేందుకు హామీ కల్పించడమన్నది రెండో వ్యూహం. దీనివల్ల ఆ యా కమ్యూనిటీల పరిధిలో మహిళలకు సమాన హక్కులు లభిస్తాయి. అంటే హిందూ పురుషులు, హిందూ మహిళలు, ముస్లిం పురుషులు, ముస్లిం మహిళలు, అలాగే గిరిజన పురుషులు, గిరిజన మహిళల మధ్య సమాన హక్కులు లభిస్తాయి. అలాగే కమ్యూనిటీల మధ్య అంటే హిందువులు, ముస్లింలు, గిరిజనులు, పార్శీలు, క్రైస్తవులు, సిక్కులు తదితరాల మధ్య సమాన హక్కులు లభిస్తాయి. దీనిపై కూలంకషంగా కసరత్తు చేసిన తర్వాత, 2016లో మోడీ ప్రభుత్వం జస్టిస్ బి.ఎస్.చౌహాన్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన 21వ లా కమిషన్ ఇదే రీతిలో నిర్ధారణకు వచ్చింది. 'కుటుంబ చట్టాల సంస్కరణలు' శీర్షికతో 2018 ఆగస్టులో తీసుకువచ్చిన కన్సల్టేషన్ పేపర్‌లో ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఉమ్మడి పౌర స్మృతి అమలును పరిశీలించాల్సిందిగా ప్రభుత్వం లా కమిషన్‌ను ప్రత్యేకంగా కోరింది. ఇది "అవసరమూ కాదు, వాంఛనీయమూ కాదు" అంటూ లా కమిషన్ నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. ప్రత్యేక వివాహ చట్టం, గృహ హింస నిరోధక చట్టం తదితర లౌకిక చట్టాలను బలోపేతం చేసి, విస్తరించాలంటూ మొదటగా ఈ కమిషన్ సవివరమైన సిఫార్సులు చేసింది. ఇక రెండోది, హిందువులు, ముస్లింలు (సున్నీలు, షియాలు రెండు వర్గాలు), క్రైస్తవులు, పార్శీలు, సిక్కులు, వివిధ రకాలైన గిరిజన కమ్యూనిటీలకు వర్తించే విభిన్నమైన వ్యక్తిగత (పర్సనల్), సాంప్రదాయ చట్టాలను సవివరమైన రీతిలో అధ్యయనం చేసిన తర్వాత, వివాహం, విడాకులు, పిల్లల సంరక్షణ, దత్తత, వారసత్వం వంటి కీలకమైన కుటుంబ చట్టాలపై సిఫార్సులు చేసింది. విభిన్న కమ్యూనిటీల పర్సనల్ చట్టాల పరిధిలో లక్షిత సంస్కరణలు తీసుకురావాలని పేర్కొంది.చర్చలు, సంప్రదింపులు విస్తృతంగా జరిపిన తర్వాత, 75,378 స్పందనలు కమిషన్‌కు అందాయి. సమాన చట్టాల కోసం అన్ని కమ్యూనిటీల మహిళల పోరాటాలను కచ్చితంగా ముందుకు తీసుకెళ్ళగలిగేలా అత్యంత ఉపయుక్తమైన నిర్దిష్ట ప్రణాళిక (బ్లూ ప్రింట్)ను కమిషన్ రూపొందించింది. ప్రస్తుతమున్న హిందూ పర్సనల్ చట్టాల్లో హిందూ మహిళలు ఎదుర్కొంటున్న అనేక వివక్షలను ఈ నివేదిక వివరించింది. సహ భాగస్వామి లేదా సహ వారసత్వం అన్న హిందూ చట్ట భావనను రద్దు చేయాలని సిఫార్సు చేసింది. 2005 సంస్కరణ తీసుకువచ్చిన తర్వాత కూడా మహిళలకు దీనివల్ల అన్యాయం జరుగుతోందని పేర్కొంది. హిందూ అవిభాజ్య కుటుంబం భావన నుండి వచ్చిన పన్ను మినహాయింపులను కూడా రద్దు చేయాలని సిఫార్సు చేసింది. కేవలం ముస్లింలకే సంస్కరణలు అవసరమని చెబుతున్న బిజెపి నేతల అభిప్రాయాలకు భిన్నంగా లా కమిషన్ పై సిఫార్సులు చేసినందునే ఆ నివేదికను చెత్త బుట్ట దాఖలు చేశారా ? మూడుసార్లు తలాక్ చెప్పి విడాకులు తీసుకునే పద్ధతిని నిషేధించి 'మన ముస్లిం కుమార్తెలకు' సాయం చేసిన ఏకైక ప్రభుత్వం తమదేనని మోడీ ప్రభుత్వం చెప్పుకుంటోంది. కానీ, తలాక్‌ను ముఖ్యమైన మతాచారం కాదంటూ అది చట్టవిరుద్ధమని ప్రకటించింది సుప్రీంకోర్టని...లా కమిషన్ తన నివేదికలో పేర్కొనడం బహుశా మోడీ ప్రభుత్వానికి మరింత ఇబ్బందికరంగా పరిణమించి వుండవచ్చు. మోడీ ప్రభుత్వ చట్టాన్ని నేరుగా విమర్శించకుండా, గృహ హింసను నివారించడంపై పౌరచట్టం నిబంధనలను వర్తింపచేయడం ద్వారా ముస్లిం బాధిత మహిళను కాపాడేందుకు చర్యలు తీసుకోవడం అవశ్యమని లా కమిషన్ పేర్కొంది. ఎందుకంటే...మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టం మహిళలకు ఎలాంటి ఉపశమనాన్ని ఇవ్వకుండా, కేవలం ముస్లిం పురుషులను జైలుకు పంపుతుంది.

తన ఎజెండాను అమలు చేయడానికి సంకుచిత రాజకీయ పరిశీలనలను అనుమతిస్తూ, మోడీ ప్రభుత్వం ఈ విలువైన నివేదికను పట్టించుకోకపోవడం అత్యంత దురదృష్టకరం. 2018లో ఈ నివేదికను ప్రభుత్వానికి అందచేశారు. ఏ ఒక్క చట్టాన్ని తీసుకురాకుండా లేదా ఏ కమ్యూనిటీకి కూడా పర్సనల్‌లా లో సంస్కరణలు తీసుకువచ్చేందుకు తీవ్ర స్థాయిలో చర్చలు, సంప్రదింపులు జరపకుండానే మోడీ ప్రభుత్వం తన రెండవ దఫా పదవీ కాలాన్ని మొత్తంగా వృధా చేసింది. యుసిసిని రుద్దేందుకు చేసిన ప్రయత్నాన్ని 21వ లా కమిషన్ తిరస్కరించిన తర్వాత, ఎలాంటి కారణాలు లేకుండానే, మరోసారి ఈ అంశాన్ని పరిశీలించాలంటూ జస్టిస్ రీతూ రాజ్ అవస్థి నేతృత్వంలో 22వ లా కమిషన్‌ను ఏర్పాటు చేశారు. దాంతో మరోసారి అభిప్రాయాలు తెలియచేయాల్సిందిగా కోరారు. ఇదంతా కేవలం ప్రజల సమయాన్ని, ధనాన్ని వృధా చేయడమే. కమిషన్‌ను తన స్వంత విధుల నుండి, ప్రాధాన్యతల నుండి పక్కకు మళ్ళించడమే. అయితే మోడీ ప్రభుత్వ హయాంలో, ఈ అసంబద్ధత కూడా సాధ్యమే. ఇక్కడ మహిళల హక్కులకు సంబంధించి చర్యలు తీసుకోవాలన్నది వారి ఎజెండా కాదని, సమాజంలో చీలిక తెచ్చేందుకుగాను ఎన్నికల ఎజెండాతో ముందుకెళ్ళడానికే ఇదంతా అన్నది సుస్పష్టం.

మహిళలందరి సమానత్వాన్ని పెంచగల-మహిళా రిజర్వేషన్ బిల్లు, కుల దురహంకార నేరాల వ్యతిరేక చట్టం, వివాహ కాలంలో (వివాహ సమయంలో సంపాదించుకున్న ఆస్తులన్నింటికీ ఉమ్మడి యాజమాన్యం) ఏర్పాటు చేసుకున్న ఆస్తులన్నింటికీ కమ్యూనిటీ ఆఫ్ ప్రాపర్టీ లా, వైవాహిక బంధంలో అత్యాచారాన్ని నేరపూరితంగా ప్రకటించే చట్టం – వంటి పెండింగ్‌లో వున్న లౌకిక చట్టాలను అలక్ష్యం చేయడమో లేదా తిరస్కరించడమో చేస్తోంది. మోడీ ప్రభుత్వం తన మొదటి పదవీ కాలంలో గానీ లేదా రెండవ పదవీ కాలంలో కానీ ఇప్పటి వరకు మహిళల అనుకూల చట్టాన్ని ఒక్కటంటే ఒక్కటి కూడా తీసుకురాలేదు.ఇటీవల భోపాల్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ, ఉమ్మడి పౌర స్మృతిని తీసుకు రావడానికి తమ ప్రభుత్వ కృతనిశ్చయాన్ని మరోసారి చెప్పుకొచ్చారు. దీన్ని వ్యతిరేకించే వారందరూ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఒకే ఇంట్లో ఒక సభ్యుడికి ఒక చట్టం, మరో సభ్యుడికి మరో చట్టం వుంటే, ఆ ఇల్లు లేదా కుటుంబం నడపగలమా? అటువంటపుడు ద్వంద్వ వ్యవస్థతో దేశాన్ని ఎలా పాలించగలం? అని ఆయన ప్రశ్నించారు. ఆయన అవగాహనలో లక్ష్యంగా చేసుకున్న ద్వంద్వ వ్యవస్థ అంటే ముస్లిం కమ్యూనిటీ పర్సనల్ చట్టాలు. అందుకే ఆయన పదేపదే మన ముస్లిం కుమార్తెలంటూ ప్రస్తావిస్తున్నారు.

కానీ ఇక్కడ ఈ ద్వంద్వ వ్యవస్థలను మనకు అందచేసింది భారత రాజ్యాంగమనే విషయం భారత ప్రధానికి తెలియదని అనుకోగలమా? భారత్‌కి సంబంధించినంతవరకు దురదృష్టవశాత్తూ ప్రధాని రాజ్యాంగబద్ధమైన కళ్ళద్దాల్లో నుండి దేశాన్ని చూడడం లేదు. సంఘ పరివార్ రాజకీయ కళ్ళద్దాల్లో నుండి చూస్తున్నారు. అందువల్లే, ప్రధాని మొత్తంగా ముస్లిం కమ్యూనిటీ పట్ల తనకు గల మతపరమైన వ్యామోహాన్ని అధిగమించి మరీ, ఉమ్మడి పౌర స్మృతిని దేశంలో విధించడం వల్ల తలెత్తే పర్యవసానాల గురించి ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యం చేస్తున్నారు.

"రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌కు సంబంధించి (ఉమ్మడి పౌర స్మృతి) సాధ్యాసాధ్యాలనేది మొట్టమొదటగా కనిపించే సమస్యగా వుంది." అని లా కమిషన్ తన నివేదికలో స్పష్టంగా పేర్కొంది (పేరా 1.23). త్రిపుర, అస్సాం, మిజోరాం, మేఘాలయలో నిర్దిష్ట ప్రాంతాలకు వర్తించే 244వ అధికరణం కింద ఆరవ షెడ్యూల్ ప్రత్యేకంగా జిల్లా, ప్రాంతీయ మండళ్ళను ఏర్పాటు చేసింది. ఈ షెడ్యూల్ కింద వివాహం, విడాకులు, ఆస్తి హక్కులు వంటి కుటుంబ చట్టాలతో సహా పలు అంశాలపై గవర్నర్ అనుమతితో శాసనాలు రూపొందించే హక్కు వుంది. అదనంగా, 371ఎ, బి, సి, ఎఫ్, జి, హెచ్ అధికరణలు, ఆరు ఈశాన్య రాష్ట్రాలకు ప్రత్యేక హక్కులు, మినహాయింపులను అందచేస్తున్నాయి. ఉదాహరణకు, 371ఎ అధికరణం నాగా తెగలకు, 371జి మిజో తెగలకు సంబంధించినది. సాంప్రదాయ చట్టానికి సంబంధించిన మతపరమైన, సామాజిక ఆచారాలు, సాంప్రదాయాలు, పౌర న్యాయం, క్రిమినల్ న్యాయం వంటి వాటిని కాపాడేందుకు ప్రత్యేక నిబంధనలను ఈ రెండు అధికరణలు అందిస్తున్నాయి. తమ సాంప్రదాయ చట్టానికి సంబంధించి తమ రాజ్యాంగ హక్కులను ప్రభావితం చేసేలా ఏ చర్యలైనా తీసుకునేటపుడు ఈశాన్య ప్రాంతంలోని ఈ రాష్ట్రాల్లో గిరిజన తెగలు ఎలా ప్రతిస్పందిస్తాయి? ఇప్పటికే మణిపూర్ కొండ ప్రాంత గిరిజనుల వంటి వారు అనేక విషయాల్లో దెబ్బతిన్నారు. ఐదవ షెడ్యూల్ ఏరియాల్లో, షెడ్యూల్ ఏరియాలకు పంచాయితీ విస్తరణ చట్టాన్ని (పిఇఎస్‌ఎ) చేయడం ద్వారా గ్రామ సభలకు చట్టపరమైన హక్కులు ఇవ్వబడ్డాయి. స్వయం పాలన ద్వారా సాంప్రదాయ, సామాజిక ఆచారాలకు రక్షణ కల్పించబడింది. మధ్య, తూర్పు భారతంలో గిరిజన కమ్యూనిటీలు ఇప్పటికే నయా ఉదారవాద ఆర్థిక విధానాల వల్ల దాడులకు గురయ్యాయి. ఈ విధానాలు వారి అటవీ భూములను లాక్కుంటున్నాయి. ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేయాలని చూడడం వల్ల భారతదేశవ్యాప్తంగా గిరిజన తెగల రాజ్యాంగ, చట్ట నిబంధనలతో ప్రత్యక్ష ఘర్షణ తలెత్తుతుంది. ముందుగా దీనిపై ప్రధాని సమాధానం చెప్పాలి. ద్వంద్వ వ్యవస్థలకు, గిరిజన తెగల రాజ్యాంగ, చట్ట నిబంధనలకు ప్రధాని, ఆయన ప్రభుత్వం, పార్టీలు వ్యతిరేకమా? ఉమ్మడి పౌర స్మృతిని బలవంతంగా రుద్దేందుకుగాను ఆయన ఈ రక్షణలన్నింటినీ రద్దు చేయాలని చూస్తున్నారా? లేదా గిరిజన తెగలకు కాకుండా కేవలం ముస్లింలకు మాత్రమే ఉమ్మడి పౌర స్మృతి వర్తిస్తుందా? వీటిపై ప్రధాని తన వైఖరిని స్పష్టం చేయాల్సి వుంది.

## కడుపునొప్పి భరించలేక బావిలో దూకి వ్యక్తి ఆత్మహత్య

**మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 5 :** కడుపు నొప్పి భరించలేక బావిలో దూకి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంచాల మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మంచాల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన నర్ల అంజయ్య 75 గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతూ భరించలేక 4వ తేదీ రాత్రి ఇంట్లో పడుకుని తెల్లవారుజామున లేచి వెళ్లి 05 వతేదీ ఉదయం 08:00 గంటలకు తూం బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన రాసుల వెంకటయ్య కొడుకు నర్ల లింగయ్యకు సమాచారం ఇచ్చాడు. బొంగులూరు గేట్ సమీపంలో ఉన్న లింగస్వామి తన తండ్రి వద్దకు హుటా హుటిన వచ్చి చూసేసరికి మరణించి ఉన్నాడని తన తండ్రిని బావిలోంచి బయటకు తీసి చనిపోయాడని గమనించాడు. గత 7 నెలలుగా అనారోగ్యంతో ఉన్నారని, బుధవారం రాత్రి తన తండ్రి ఇంట్లో నిద్రిస్తున్నట్లు చూశానని, కానీ ఉదయం 06 గంటలకు లేచి చూసేసరికి ఇంట్లో తన తండ్రిని కనిపించక లేదన్నారు. ఇంకా, తన తండ్రి అనారోగ్యం భరించలేకనే బావిలో దూకి చనిపోయాడని ఫిర్యాదుదారుడు నార్ల లింగయ్య పేర్కొన్నాడు. తన తండ్రి



మరణంపై ఎటువంటి అనుమానం లేదని అవసరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుచేయగా మంచాల సీఐ మధు ఎఫ్ఐఆర్ నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## హిందూత్వ- కార్పొరేట్ కూటమిది ఏ విధానం ?

కొత్త గుత్త పెట్టుబడిదారీ సంస్థలైన అదానీ, అంబానీలు మోడీ ప్రభుత్వానికి మద్దతును అందించడంలో బాగా చురుకుగా వ్యవహరిస్తున్నారు. దానికి ఫలితంగా ఈ సంస్థలు పొందుతున్న ప్రయోజనాలు కూడా ఇబ్బడిముబ్బడిగా ఉన్నాయి. వీటితో పోల్చితే ఎప్పటి నుండో గుత్త సంస్థలుగా ఉన్నవి ఈ విషయంలో వెనకబడ్డాయి. దానర్థం ఆ పాత గుత్త సంస్థలు మోడీని బలపరచడానికి విముఖంగా ఉన్నట్టు కాదు. నిజానికి టాటా సంస్థల అధినేత నాగపూర్ లోని ఆరెస్సెస్ కేంద్ర కార్యాలయానికి వెళ్ళి తమ మద్దతు ప్రకటించడం ఆ సంస్థ హిందూత్వ ప్రభుత్వానికి ఎంత సన్నిహితంగా ఉందో సూచిస్తుంది. ప్రతీ ఆధునిక సమాజంలోనూ ఫాసిస్టు శక్తులు ఉంటాయి. సాధారణ పరిస్థితుల్లో అవి సమాజ జీవితపు ప్రధాన స్రవంతికి దూరంగానో, కాస్త ఎడంగానో నామమాత్రపు శక్తులుగా కొనసాగుతూ వుంటాయి. ఒకసారి గుత్త పెట్టుబడిదారీ వర్గం ఈ శక్తులకు మద్దతునివ్వడం జరిగితే అవి అమాంతం కేంద్ర స్థానాన్ని ఆక్రమించుకుంటాయి. గుత్త పెట్టుబడిదారీ వర్గం ఈ ఫాసిస్టు శక్తులకు కావలసినంత ధనాన్ని అందిస్తుంది. విపరీతమైన మీడియా కవరేజి ఇస్తుంది. పెట్టుబడిదారీ సంక్షోభం ఏర్పడి దాని వలన నిరుద్యోగం బాగా పెరిగిపోయి దాని పర్యవసానాలు ఆ గుత్త పెట్టుబడిదారీ వర్గ ఆధిపత్యానికే ఒక సవాలుగా మారినప్పుడు ఆ వర్గం ఫాసిస్టు శక్తులకు పూర్తి మద్దతునందిస్తుంది.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులుగా విజయం సాధించడం పై సంబరాలు

**తుర్కయంజాల్, సూర్య టుడే :**రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల్లో భాజపా గెలుచుకోవడంతో తుర్కయంజాల్ లో ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో తుర్కయంజాల్ కూడలిలో బాణసంచ కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ పాల్గొని మాట్లాడుతూబీజేపీ అభ్యర్థులు ఘన విజయం సాధించడంపై . రాష్ట్ర ప్రజలకు బీజేపీపై ఎంత నమ్మకం ఉందో మరోసారి ఈ



ఎన్నికల్లో నిరూపించారని అన్నారు. కాంగ్రెస్ డబ్బులతో గెలవాలని చూసినా.. ప్రజలు మాత్రం బీజేపీ అభ్యర్థులనే గెలిపించారన్నారు. ఈ కార్యక్రమంలోఎస్సి మోర్చా కోశాధికారి రమేష్ , శ్రవణ్ గౌడ్ , సంజీవ రెడ్డి, మైలారం బాబు , ధారా వెంకటేష్ , నాగరాజు , విశాల్ , గుండా కృష్ణ , సురేష్ , శేఖర్ రెడ్డి , మల్లెల రమేష్ , నవీన్ , మాలిక్ , మరియన్న తదితరులు పాల్గొన్నారు.

# రక్తం పీల్చేసే.. తలసేమియా!

రక్తం..
శరీరాన్ని నడిపిస్తుంది. రక్త ప్రసరణ నిరంతర ప్రక్రియ. శరీరం చేసే పని.. ఖర్చయిన రక్తాన్ని బట్టి కొత్త రక్తం ఉత్పత్తి అవుతుంది. కానీ.. కొందరు చిన్నపిల్లల్లో రక్తం నీళ్లు తాగినట్లే ఖర్చవుతుంది. ఉత్పత్తి కూడా మందగిస్తుంది. మరి బతికేది ఎట్లా? శరీరం పనిచేసేది ఎట్లా? నిరంతరాయంగా రక్తం ఎక్కించడం ఒక్కటే మార్గం. మే 8న అంతర్జాతీయ తలసేమియా దినోత్సవం సందర్భంగా దీని గురించి తెలుసుకుందాం!అవయవాలన్నీ సక్రమంగా పని చేయాలంటే రక్తం అవసరం. మానవ జీవక్రియలన్నీ రక్త ప్రసరణ ఆధారంగానే జరుగుతాయి. ఎర్ర రక్తకణాలైనా.. తెల్ల రక్తకణాలైనా సమాన స్థాయిలో ఉంటేనే ఆరోగ్యంగా ఉంటా రు. అయితే కొందరి శరీరంలో ఎర్ర కణాలు తగ్గుతాయి. అవసరమైనంత రక్తం ఉత్పత్తి కాదు. ఇదే తలసేమియా.

**ఏంటీ తలసేమియా?**

ఎముక మూలుగలో హిమోగ్లోబిన్ ఉండే ఎర్రరక్తకణాల ఉత్పత్తి నిలిచిపోవడాన్ని తలసేమియా వ్యాధి అంటారు. మేనరికపు వివాహాలు చేసుకున్న తల్లిదండ్రుల వల్ల జన్యుపరంగా ఇది సంక్రమిస్తుంది. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ లెక్కల ప్రకారం ప్రపంచంలో 4.5% మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. 25% మంది పుట్టుకతోనే ఈ వ్యాధిగ్రస్తులయ్యే ప్రమాదం ఉంది. మిగతా 25% మంది సంపూర్ణ ఆరోగ్యవంతులు కావచ్చు. మరో 50% కేవలం వాహకులుగా మిగిలిపోవచ్చు. వీరికి పెద్దగా సమస్యలు ఉండవు. కానీ మరో వాహకుడి ద్వారా కలిగిన సంతానానికి మాత్రం తలసేమియా వస్తుంది.

**ఎన్ని రకాలు? తలసేమియా రెండు రకాలు.**

**1.ఆల్ఫా తలసేమియా ఇది రెండు రకాలు.**

హిమోగ్లోబిన్ హెచ్: ఎముకల సంబంధిత సమస్యలు వస్తాయి. నుదురు, దవడల వద్ద ఎముకలు పరిమాణానికి మించి పెద్దగా ఉంటాయి. బుగ్గలు పెరుగుతుంటాయి. కామెర్లు సోకి, చర్మం పసుపురంగులోకి మారిపోతుంది. కళ్లల్లోని నల్ల గుడ్డు పెద్దగా కనిపిస్తుంది. హైడ్రాప్స్ ఫెటలిస్: ఇది సోకిన శిశువులు జన్మించిన కొద్దిరోజులకే మరణిస్తారు. కొంతమంది గర్భంలోనే చనిపోతుంటారు. 2.బీటా తలసేమియా: ఇది మేజర్ తలసేమియా, ఇంటర్మీడియా తలసేమియా అని రెండు రకాలు. పిల్లలకు రెండేళ్ల వయస్సు రావడానికి ముందే మేజర్ తలసేమియా లక్షణాలు బయటపడతాయి. ఈ వ్యాధివల్ల బీటా గ్లోబిన్ జన్యువులు ప్రభావితమవుతాయి. పిల్లల ప్రాణానికి ప్రమాదం కలిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇది సోకినవారికి తరచుగా రక్తాన్ని ఎక్కిస్తుండాలి. ఇంటర్మీడియా తలసేమియా తీవ్రత బీటా కంటే తక్కువగా ఉంటుంది.

**లక్షణాలు**

-తలసేమియా వ్యాధి సోకిన పిల్లల్లో లక్షణాలు ముందుగా బయటపడవు. కాస్త ఆలస్యంగా బయటపడుతాయి.

-ఈ వ్యాధి చిన్నారులలో మూడు నెలల వయస్సు నుంచి 18 నెలల వయస్సు మధ్య బయటపడుతుంది.

-ముఖం పీక్కుపోయి, బాల్యంలోనే ముడతలు పడినట్టుగా ఉంటుంది.

-తరచుగా అనారోగ్యాలు వస్తుంటాయి.

-ఆకలి సరిగా ఉండదు. మందకొడిగా ఉంటారు.

-శారీరక ఎదుగుదల కనిపించదు.

-పిల్లలు పాలిపోయినట్టుగా ఉంటారు. శరీర రంగులోనూ తేడా ఉంటుంది.

-కామెర్లు సోకి చర్మం పసుపు రంగులోకి మారుతుంది.

-కొన్నిసార్లు కళ్లల్లోని తెల్లగుడ్డు పసుపు రంగులో కనిపిస్తుంది.

-బొడ్డు భాగంలో వాపు ఉంటుంది.

**నిర్ధారణ ఎలా?**

తలసేమియా వ్యాధిని నిర్ధారించడానికి కొన్ని ముఖ్యమైన పరీక్షలు చేయాలి. దంపతులు, గర్భిణులకు హెచ్‌బీ, ఎ2 స్థాయి రక్త పరీక్షలు చేస్తారు. గర్భిణులకు సీవీసీ శాంపిల్ పరీక్షలు చేసి శిశువుకు తలసేమియా ఉందా లేదా? అన్న విషయం నిర్ధారిస్తారు. హిమోగ్లోబిన్ ఎలక్ట్రోఫొరెసిస్ పరీక్ష ద్వారా ఈ వ్యాధి లక్షణాలను తెలుసుకోవచ్చు. ఈ పరీక్ష ద్వారా ఎర్ర రక్తకణాల్లో ఉన్న వివిధ కణజాలాలను వేరుచేస్తారు. వాటిలో విభిన్నంగా ఉన్న కణజాలాలను గుర్తిస్తారు.


**ఎలా వస్తుంది?**

ఆక్సీజన్‌ను రక్తం ద్వారా శరీరంలోని అన్ని భాగాలకూ అందించే బాధ్యత హిమోగ్లోబిన్‌దే. తలసేమియా రోగుల్లో శరీరానికి అవసరమైనంతగా ఎముకల మూలుగల్లో హిమోగ్లోబిన్ ఉత్పత్తి కాదు. కొన్నిసార్లు ఉత్పత్తయినా ఎక్కువకాలం నిల్వ ఉండదు. హిమోగ్లోబిన్ నిల్వలు దారుణంగా పడిపోతాయి. అలా పడిపోయిన ప్రతిసారీ హిమోగ్లోబిన్‌ను కృత్రిమంగా రక్తం ద్వారా అందించాలి. సకాలంలో అందించకపోతే ప్రాణం పోతుంది. తల్లిదండ్రుల్లో ఉండే జన్యుపరమైన లోపాల కారణంగా ఈ వ్యాధి పిల్లలకు సంక్రమిస్తుంది. జన్యువుల్లో వ్యత్యాసాలు ఉన్నప్పుడు తలసేమియా వస్తుంది.

**జాగ్రత్తలు ఏంటి?**

-ఎట్టి పరిస్థితుల్లోనూ మేనరికపు వివాహాలు, రక్త సంబంధీకులు, దగ్గరి బంధువుల మధ్య వివాహాలు చేసుకోకూడదు.

-దూరపు సంబంధాలైనా వివాహానికి ముందుగానే రక్త పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరం.





-తలసేమియా ఉన్నట్టు రక్త పరీక్షల్లో తేలితే ముందే జాగ్రత్తపడే అవకాశం ఉంటుంది.

-తలసేమియా సోకిన వారికి రక్తం ఎక్కించిన ప్రతిసారీ ల్యూకో డిప్లీషన్ ఫిల్టర్లు వాడాలి.

-క్రమం తప్పకుండా దంత, గుండె, మూత్రపిండాల, క్యాల్షియం, ఫాస్పరస్ స్థాయిలను తెలిపే పరీక్షలు చేయిస్తుండాలి.

-వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి. అప్పుడే ఆ బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడు.


-తలసేమియా గల పిల్లలకు వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉంటుంది. అందువల్ల ఎలాంటి ఇన్ఫెక్షన్లు సోకకుండా చూసుకోవాలి.

-నెలకు సుమారు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు మందుల కోసం తప్పనిసరిగా ఖర్చు చేయాలి.

**చికిత్స ఏంటి?**

తలసేమియా వ్యాధి లక్షణాలను బట్టి చికిత్స చేయాల్సి ఉంటుంది. శరీరంలో ఎర్ర రక్త కణాల సంఖ్యను పెంచడానికి తరచుగా రక్తాన్ని ఎక్కిస్తుండాలి. కొంతమందికి ప్రతి ఇరవైఒక్క రోజులకు ఒకసారి రక్తాన్ని ఎక్కించాలి. ఎముకల్లో ఉన్న కణాలను మార్పిడి చేసి వ్యాధిని నివారించవచ్చు. దీన్ని వైద్య పరిభాషలో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ అంటారు. ఐతే.. తలసేమియా రోగులందరికీ ఇది చేయడం సాధ్యం కాదు. రక్తం ఎక్కించిన రోగుల్లో ఐరన్ సాధారణ స్థాయికి మించి ఉంటుంది. ఊపిరితిత్తులు, గుండెపై ప్రభావం చూపుతుంది. అలాంటి రోగులు ఐరన్ కేలేషన్ థెరపీ చేయించుకోవాలి. ఈ థెరపీని ఇంజక్షన్ రూపంలో తీసుకోవాలి. శరీరంలో అదనంగా ఉన్న ఐరన్ కణాలను ఇది బయటకు పంపుతుంది.

# చిన్న వయసులో గుండె సమస్యలా..



**వీలైనంత త్వరగా ఆ జాడ్యాలను వదిలించుకోవాల్సిందే!**

గుండె.. మానవుని శరీరంలో అత్యంత ప్రధానమైంది. పుట్టిన క్షణం నుంచీ అన్ని అవయవాలకూ నిరంతరం రక్తాన్ని పంపింగ్ చేస్తూనేఉంటుంది. ఒక్క క్షణమైనా విరామం లేకుండా.. మనిషి చనిపోయేంత వరకూ బాధ్యతలు నిర్వర్తించే ఏకైక అవయవం ఇదే. గుండె పనితీరుపైనే మనిషి జీవితకాలం ఆధారపడి ఉంటుంది. అదే సమయంలో మనిషి జీవన శైలి కూడా గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. దారి తప్పుతున్న జీవన విధానాన్ని సరిదిద్దుకోలేకపోతే గుండెకు గండమేనంటున్నారు నిపుణులు. మారుతున్న కాలంతోపాటు మనిషి జీవన విధానం, ఆహారపు అలవాట్లలోనూ అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. మన జీవితాల్ని సుఖమయం చేయడానికి అందుబాటులోకి వస్తున్న ఆధునిక సౌకర్యాలు, అత్యాధునిక సాంకేతికత ప్రత్యక్షంగాను, పరోక్షంగాను గుండెకు గునపపు పోట్లు పొడుస్తున్నాయి. ఒకప్పుడు 60-70 ఏండ్లు నిండిన వారిలోనే కనిపించిన గుండె సమస్యలు నేడు పాతికేండ్ల యువతలో కూడా బయటపడుతున్నాయి. వయసు పైబడిన వారిలో హృద్రోగ సమస్యలకు ప్రత్యేకమైన కారణాలంటూ ఉంటాయి. కానీ చిన్న వయసులో ఇబ్బందిపెట్టే హృద్రోగాలకు మానవ తప్పిదాలే మూలమని హెచ్చరిస్తున్నారు వైద్యనిపుణులు. వీలైనంత త్వరగా ఆ జాడ్యాలను వదిలించుకోవాలని సూచిస్తున్నారు.

**మానసిక ఒత్తిడి**

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. ఏవైనా ఇబ్బందులు వస్తే కుటుంబ సభ్యులంతా కలిసి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేసేవారు. అనుభవ సంపన్నులైన పెద్దలు సలహాలు, సూచనలు ఇచ్చేవారు. ఎవరికివారు ఉన్నదానితో సంతృప్తి పడేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. న్యూక్లియర్ ఫ్యామిలీస్ పెరిగిపోతున్నాయి. ఏదైనా సమస్య వచ్చిపడితే చెప్పుకొని బాధపడటానికి, ఏదైనా పరిష్కారం అడగటానికి పెద్దదిక్కు లేకుండా పోయింది. కెరీర్‌లో పోటీతత్వం అధికమైంది. ఫిట్ ఆర్ క్విట్.. రెండే మార్గాలు. మనుగడ కోసం పోరాడాల్సిందే. ఒత్తిడిని భరించాల్సిందే. ఆ ప్రభావం చదువుల మీదా పడుతున్నది. ప్రాథమిక పాఠశాల స్థాయిలోనే అపసవ్య ధోరణి ఆరంభం అవుతున్నది.

**ఆ ఒక్కటే కాదు**

ప్రపంచ వ్యాప్తంగా గుండెపోటు మరణాలకు కార్డియో వాస్క్యులర్ డిసీజ్(సీవీడీ) ప్రధాన కారణమని చెబుతారు. కానీ అన్ని సందర్భాల్లోనూ సీవీడీ వల్లే గుండెపోటు వచ్చే అవకాశం తక్కువ. గుండె అనేది ఒక యంత్రం లాంటిది. అది పనిచేయడానికి వేర్వేరు విభాగాల సహకారం అవసరం. గుండెలోని నాలుగు ప్రధాన భాగాలకూ నిర్దిష్టమైన విధి విధానాలు ఉంటాయి.

**1. కండరాలు**

ఇవి పంపులా పనిచేస్తాయి. శరీరంలోని ఇతర భాగాలకు రక్తాన్ని సరఫరా చేసే శక్తిమంతమైన గూడ్సు బండిలా కూడా వ్యవహరిస్తాయి. ఈ కండరాలు బలహీనమైనప్పుడు గుండె విఫలం అవుతుంది.

**2. కవాటాలు**

గుండె గదిలో నాలుగు కవాటాలు ఉంటాయి. ఇవి తెరుచుకోవడం, మూసుకోవడం ద్వారా హృదయ స్పందన జరుగుతుంది. రక్తం ఒకే దిశలో ప్రవహించేందుకు ఈ కవాటాలు దోహదపడతాయి. తెరుచుకోవడం, మూసుకోవడం అనే ప్రక్రియ సరిగ్గా జరగకపోతే గుండె పనితీరుకు అవరోధం ఏర్పడుతుంది. ఎకో కార్డియోగ్రామ్(2డి-ఎకో), ఎంఆర్ఐ పరీక్షల ద్వారా గుండె కవాటాల పనితీరు, గుండె పంపింగ్ సామర్థ్యాన్ని తెలుసుకోవచ్చు.

**3.విద్యుత్ వ్యవస్థ**

గుండె కండరాలలోని సన్నని క్లిష్టమైన ఫైబర్స్ ద్వారా గుండె లోలోపల విద్యుత్ ప్రసరణ జరుగుతుంది. రక్తాన్ని పంపింగ్ చేసి.. బయటికి పంపడానికి ఈ విద్యుత్ ప్రసరణ వ్యవస్థ ఉపయోగపడుతుంది. అయితే, ప్రసరణలో ఏర్పడే అసాధారణ పరిణామాల్ని 'అరిత్మియా' అంటారు. ఈసీజీ పరీక్షల ద్వారా ఈ మార్పులను గుర్తించవచ్చు.

**4. రక్తప్రవాహ వ్యవస్థ**

గుండె బయటి ఉపరితలంపై రక్తనాళాల సమూహం ఉంటుంది. వీటినే కరొనరీ ధమనులు అంటారు. ఇవి గుండె కండరాలకు రక్తాన్ని సరఫరా చేస్తాయి. ఈ రక్తనాళాల్లో లేదా ఇతర భాగాల్లో కొలెస్ట్రాల్ వంటివి పేరుకుని పోయినప్పుడు..రోగులు గుండెపోటుతో మరణించే అవకాశం ఉంది.

**జీవనశైలి ప్రభావం**

సాధారణంగా గుండెపోటుకు రక్తపోటు, మధుమేహం ప్రధాన కారణాలని చెబుతారు. కానీ ఈ రెండు సమస్యలూ లేనివారికి కూడా గుండెపోటు వస్తున్నది. ప్రత్యేకించి, యుక్తవయసు వారిలోనూ హృద్రోగాలు అధికంగా కనిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణాలు.. మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ, వ్యాయామం లేకపోవడం.

**రక్తనాళాలు.. ధూమపానం**

పొగ తాగడం వల్ల రక్తం చిక్కబడుతుంది. ఫలితంగా గడ్డకట్టే తత్వం పెరిగిపోతుంది. మృదువుగా ఉండాల్సిన రక్తనాళాలు కఠినంగా మారుతాయి. రక్తపోటు పైపైకి లేస్తుంది. మంచి కొలెస్ట్రాల్ తగ్గి, చెడు కొలెస్ట్రాల్ పెరిగిపోతుంది. రోగి పీల్చిన పొగ నేరుగా రక్తనాళాలను దెబ్బతీస్తుంది. దీనివల్ల రక్తం తక్షణమే గడ్డకట్టిపోయి.. గుండెపోటు వచ్చే అవకాశాలు అధికం. ఇక పొగతాగని వారిలో.. ఇతరులు వదిలే పొగను పీల్చడం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం 20 శాతం వరకూ ఉంటుంది. ఈ పరిస్థితిని పాసివ్ స్మోకింగ్ అంటారు.

**రక్షణ కవచాలు..**

డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.

ధూమపానం మానేయాలి.

తాజా పళ్ళు, కూరగాయలు తీసుకోవాలి.

తీపి, ఉప్పు, నెయ్యి తగ్గించాలి.

ప్రాసెస్డ్, ప్యాకేజ్డ్ ఫుడ్ వద్దు.

బరువు పెరగకుండా చూసుకోవాలి.

వారానికి ఐదు రోజులు.. రోజూ కనీసం 30 నిమిషాలు వాకింగ్, జాగింగ్, స్విమ్మింగ్ చేయాలి.

షుగర్, కొలెస్ట్రాల్ నియంత్రణలో పెట్టుకోవాలి.

తరచూ బీపీ పరీక్షించుకోవాలి.

మితిమీరిన వ్యాయామమూ వద్దు.

ఒత్తిడిని తగ్గించే యోగా, ధ్యానం తదితర మార్గాలు ఎంచుకోవాలి.

పాజిటివ్ దృక్పథాన్ని అలవరచుకోవాలి. ఆనందంగా ఉండాలి.

ఏడాదికి ఒకసారైనా కంప్లీట్ బాడీ చెకప్ చేయించుకోవాలి.

కనీసం ఏడుగంటలు నిద్రపోవాలి. లేకపోతే, జీవ గడియారం తీవ్రంగా దెబ్బతింటుంది.

చిన్న చిన్న పనులకే ఆయాసంగా అనిపించడం, గుండె స్పందన వేగం పెరగడం.. తదితర సమస్యలు కనుక ఉంటే వైద్యులను సంప్రదించాలి.

ఆహ్లాదాన్ని కలిగించే అలవాట్లను పెంపొందించుకోవాలి.

**కొలెస్ట్రాల్‌తో తిప్పలు**

నాణ్యత లేని ఆహారం వల్ల చెడు కొలెస్ట్రాల్ పెరిగిపోతుంది. వ్యాయామం లేకపోవడంతో మంచి కొలెస్ట్రాల్ తగ్గిపోతుంది. ఈ అసమ తౌల్యం గుండెపోటుకు దారితీస్తుంది. నిజానికి, కొలెస్ట్రాల్ స్థాయిలో హెచ్చుతగ్గులు ఓ పట్టాన బయటపడవు. రక్త పరీక్షల ద్వారా మాత్రమే తెలుస్తాయి.

**ఆహారపు అలవాట్లు**

రోజురోజుకూ యువత ఆహారపు అలవాట్లు మారిపోతున్నాయి. డీప్ ఫ్రై, బేకరీ ఐటమ్స్, ప్రాసెస్డ్ ఫుడ్ .. ఫ్యాషన్ అయిపోయింది. దీనివల్ల బరువు పెరిగి కొలెస్ట్రాల్, షుగర్ స్థాయిలు అధికం అవుతున్నాయి. అంతిమంగా గుండె సమస్యలకు దారితీస్తున్నాయి.

**శ్రమ లేకపోవడం**

పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం వల్ల మనిషి శారీరక శ్రమకు దూరమవుతున్నాడు. గతంలో మహిళలు ఇంటి పనుల్ని స్వయంగా చేసుకునేవారు. కానీ ఇప్పుడు పిండి రుబ్బడానికి, బట్టలు ఉతకడానికి, అంట్లు తోమడానికి కూడా యంత్రాలు వచ్చాయి. ఫలితంగా శారీరక శ్రమ తగ్గిపోయింది. పురుషుల విషయానికొస్తే.. ఆ రోజుల్లో వ్యవసాయమే ప్రధాన వృత్తి. భౌతికమైన శ్రమ ఎక్కువగా ఉండేది. ఇప్పుడు కంప్యూటర్లు రాజ్యమేలుతున్నాయి. గంటల తరబడి ఒకే చోట కూర్చోవాల్సి వస్తున్నది. కదలికలు మందగించాయి. దీనివల్ల బీపీ, మధుమేహం దాపురిస్తున్నాయి. ఈ పరిస్థితి హృద్రోగాలకు దారితీస్తున్నది.


**అధిక బరువు, ఊబకాయం**

ఉండాల్సిన దానికంటే ఎక్కువ బరువు ఉన్నారంటే.. ఊబకాయానికి చేరువ అయినట్టే. దీన్ని బీపీ, మధుమేహం తదితర రుగ్మతలకు ప్రారంభ దశగా భావించాలి. ఎవరికైనా, బరువు హఠాత్తుగా పెరిగిపోదు. క్రమంగా అధికం అవుతూ వస్తుంది. ప్రారంభంలోనే దాన్ని నియంత్రించాలి.

**దురలవాట్లు**

ధూమపానం, మద్యపానం స్టేటస్ సింబల్‌గా మారాయి. చాలామంది డ్రగ్స్‌కు బానిసలు అవుతున్నారు. చిన్నవయసు గుండెపోట్లకు ఇదో కారణం. మాదక ద్రవ్యాల ప్రభావంతో గుండె రక్తనాళాలు కుంచించుకుపోతాయి. గుండెకు రక్త సరఫరా మందగించి గుండెపోటుకు దారితీస్తుంది. అంటే, మన గుండెకు మనమే శత్రువులుగా మారుతున్నాం. మన జీవన విధానం, ఆహారపు అలవాట్లు గుండె పనితీరుకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి.

సగానికి సగం మంది.. అపసవ్య జీవన విధానం, అనారోగ్యకర ఆహారం, ధూమపానం, మద్యపానం, డ్రగ్స్ తదితర దురలవాట్ల వల్లనే గుండె వ్యాధులకు గురవుతున్నారు. తప్పులను సరిదిద్దుకుంటే.. గుండెను భద్రంగా కాపాడుకోవచ్చు. ధర్మో రక్షతి రక్షితః ధర్మాన్ని కాపాడితే ధర్మమూ మనల్ని కాపాడుతుంది. గుండెకూ ఈ పోలిక వర్తిస్తుంది. గుండెను మనం రక్షించుకుంటే, మనల్ని గుండె రక్షిస్తుంది.



# యూపీఐ ఖాతాదారులకు అలెర్ట్..
# ఏప్రిల్ 1 నుంచి కొత్త నిబంధనలు




భారతదేశంలో నోట్ల రద్దు తర్వాత నగదు లావాదేవీలను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం ఎన్‌పీసీఐ ద్వారా యూపీఐ సేవలను పౌరులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. తక్కువ సమయంలోనే యూపీఐ సేవలను ప్రజలను ఆకర్షించాయి. చిన్న మొత్తాల చెల్లింపులకు చాలా మంది యూపీఐను వాడుతున్నారు. ఈ నేపథ్యంలో బ్యాంకులు యూపీఐ రూల్స్‌ను ఏప్రిల్ 1 నుంచి మార్చనున్నాయి. ఆ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి.(ఎన్‌పీసీఐ) ఏప్రిల్ 1 నుంచి యూపీఐ సేవల విషయంలో కొత్త నిబంధనలు అమల్లోకి తీసుకురానుంది. ముఖ్యంగా బ్యాంకులు డిస్‌కనెక్ట్ చేసిన, లేదా సరెండర్ చేసిన నంబర్‌లను ఎప్పటికప్పుడు తొలగించడం ద్వారా వారి జాబితాను క్రమం తప్పకుండా అప్‌డేట్ చేయాలని ఎన్‌పీసీఐ స్పష్టం చేసింది. నంబర్ ఆధారిత యూపీఐ చెల్లింపుల్లో వినియోగదారు సౌలభ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా ఈ కీలక అప్‌డేట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. జూలై 16, 2024న స్టీరింగ్ కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలకు అనుగుణంగా ఈ కొత్త నిబంధనను ఎన్‌పీసీఐ రూపొందించింది. తాజా మార్గదర్శకాల ప్రకారం బ్యాంకులు మొబైల్ నంబర్ రద్దు జాబితా తెలుసుకోవడానికి డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించాలి. అలాగే కనీసం వారానికోసారి క్రమం తప్పకుండా వారి డేటాబేస్‌ను అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది.

యూపీఐ నంబర్‌ను సీడింగ్ లేదా పోర్ట్ చేయడానికి యూపీఐ యాప్‌లు స్పష్టమైన ఆప్ట్-అవుట్ ఎంపికతో స్పష్టమైన యూజర్ యాక్సెప్‌టెన్సీ పొందాలి. యూపీటk యాప్ తప్పుదారి పట్టించే/బలవంతపు సందేశాలు లేకుండా స్పష్టమైన కమ్యూనికేషన్‌ను అందించాల్సి ఉంటుంది. ఎట్టిపరిస్థితుల్లోనూ లావాదేవీ సమయంలో లేదా సమయంలో యూజర్ యాక్సెప్టెన్సీను తీసుకోకూడదు. ఈ చర్యల కారణంగా యూపీఐ నంబర్ సీడింగ్ లేదా పోర్టింగ్ కమ్యూనికేషన్‌లు తప్పుడు కమ్యూనికేషన్‌ను తొలగించవచ్చు. ఈ నూతన మార్గదర్శకాలను బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ సంస్థలు మార్చి 31, 2025 లోపు పాటించాలని ఎన్‌పీసీఐ స్పష్టం చేసింది. మార్చి 31, 2025 నాటికి అన్ని బ్యాంకులు, యూపీఐ సర్వీస్ ప్రొవైడర్లు ఈ కొత్త నియమాలను పాటించాలి. ఏప్రిల్ 1, 2025 నుంచి ఎన్‌పీసీఐతో వివరణాత్మక నెలవారీ నివేదికలను కూడా పంచుకోవాల్సి ఉంటుంది. మొబైల్ నంబర్లకు లింక్ చేసిన యూపీఐ ఐడీలు, నెలకు క్రియాశీల ప్రత్యేక వినియోగదారుల వివరాలను వెల్లడించాలి. అలాగే అప్‌డేట్ చేసిన మొబైల్ నంబర్ వ్యవస్థను ఉపయోగించి నిర్వహించిన లావాదేవీల సంఖ్యను కూడా పేర్కొనాల్సి ఉంటుంది. అలాగే స్థానికంగా పరిష్కరించిన యూపీఐ నంబర్ ఆధారిత లావాదేవీల వివరాలను తెలపాల్సి ఉంటుంది. ఎన్‌పీసీఐ చర్యల కారణంగా బ్యాంకులు వారానికోసారి మొబైల్ నంబర్ రికార్డులను అప్‌డేట్ చేయాలి. ఇలా చేస్తే విఫలమైన లేదా తప్పుదారి పట్టించే లావాదేవీల ప్రమాదం గణనీయంగా తగ్గుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## వ్యాపారం

# స్టాక్ ట్రేడింగ్‌లో నష్టాలకు చెక్..
# పేటీఎంలో కొత్త ఫీచర్..!



ఆధునిక కాలంలో డిజిటల్ లావాదేవీలు విపరీతంగా పెరిగాయి. స్మార్ట్ ఫోన్లలోని వివిధ రకాల యాప్ ల ద్వారా యూపీఐ విధానంలో సులభంగా నిర్వహించుకునే వీలు కలిగింది. రోడ్డు పక్కనే ఉండే చిన్న కిరాణా షాపు నుంచి ఫైవ్ స్టార్ హోటళ్ల వరకూ బిల్లులను వీటి ద్వారా చెల్లించవచ్చు. ఇలాంటి యాప్ లలో పేటీఎం ఒకటి. దీనికి అనేక మంది యూజర్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పేటీఎం తన కస్టమర్లకు కొత్త ఫీచర్ అందుబాటులోకి తీసుకువచ్చింది. యూపీఐ ట్రేడింగ్ బ్లాక్ లకు వీలుండేలా అవకాశం కల్పించింది.ప్రస్తుతం స్టాక్ మార్కెట్ విపరీతంగా విస్తరించింది. ప్రతి ఒక్కరూ దానిలో పెట్టుబడులు పెడుతున్నారు. పేటీఎం కొత్త ఫీచర్ తో బ్రోకరేజ్ యాప్ లలో ట్రేడింగ్ చేస్తున్నప్పుడు స్టాక్ ట్రేడర్లు తమ బ్యాంక్ ఖాతాలో నిధులను నేరుగా బ్లాక్ చేసుకోవచ్చు. దీనివల్ల ట్రేడింగ్ ఖాతాలకు పెద్ద మొత్తాలను బదిలీ చేయనవసరం ఉండదు. బ్రోకర్లు డబ్బులను బదిలీ చేయడానికి బదులుగా వ్యాపారులు తమ ఖాతాలో నిధులను బ్లాక్ చేస్తారు.పేటీఎంగా పిలిచే వన్ 97 కమ్యూనికేషన్ లిమిటెడ్ తీసుకువచ్చిన యూటీఐ ట్రేడింగ్ బ్లాక్ ఫీచర్ ను సింగిల్ బ్లాక్ మల్టిపుల్ డెబిట్స్ అని క్షూడా పిలుస్తారు. దీని వల్ల స్టాక్ ట్రేడర్లకు బ్రోకింగ్ అనుభవం సులభతరం అవుతుంది. బ్లాక్ చేసిన డబ్బు వినియోగదారుడి ఖాతాలోనే ఉంటుంది. ట్రేడ్ జరిగే వరకూ దాని మీద వడ్డీ అందుతుంది.

ట్రేడింగ్ పూర్తయిన తర్వాత యూపీఐ పిన్ అవసరం లేకుండానే అవసరమైన మొత్తాన్ని తీసుకుంటుంది.యూపీఐ ట్రేడింగ్ బ్లాక్ ల వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి. బ్రోకర్లకు నిధులను బదిలీ చేయాల్సిన అవసరం లేదు. వాటిని బ్యాంకు ఖాతాలోనే బ్లాక్ చేసుకోవచ్చు.ప్రముఖ బ్యాంకుల మద్దతుతో పేటీఎం యాప్ లో బ్లాక్ చేసిన నిధులను ఒకే చోట చాలా సులభంగా ట్రాక్ చేసుకోవచ్చు.

ట్రేడింగ్ పూర్తయ్యే వరకూ నిధులు బ్యాంకు ఖాతాలో ఉంటాయి కాబట్టి తద్వారా వడ్డీని సంపాదించుకోవచ్చు.

ట్రేడింగ్ సమయంలో యూపీఐ పిన్ అవసరం లేకుండానే లావాదేవీలను వేగవంతంగా జరపవచ్చు.

ట్రేడింగ్ బ్లాక్ ను ప్రారంభించే విధానం

ముందుగా మీ బ్రోకింగ్ ప్లాట్ ఫాం ఖాతాకు లాగిన్ అవ్వాలి. నిధులను జోడించు అనే విభాగానికి వెళ్లాలి.సింగిల్ బ్లాక్ మల్టిపుల్ డెబిట్స్ అనే ఆప్షన్ ను ఎంపిక చేసుకోవాలి.అందుబాటులో ఉన్న చెల్లింపు ఎంపికల నుంచి పేటీఎం యాప్ ను ఎంచుకోవాలి.ప్రక్రియ పూర్తి కావడానికి మీ యూపీఐ పిన్ నంబర్ ను నమోదు చేయాలి.

## క్రీడలు

# సచిన్ రికార్డ్‌కే చెమటలు పట్టించిన ధోని ఖతర్నాక్ ప్లేయర్..




న్యూజిలాండ్‌కు చెందిన ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ ఛాంపియన్స్ ట్రోఫీ రెండవ సెమీఫైనల్‌లో అద్భుతమైన సెంచరీ సాధించాడు. దక్షిణాఫ్రికాపై రచిన్ 108 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ఈ సెంచరీతో, అతను రోహిత్, విరాట్ వంటి గొప్ప ఆటగాళ్లకు కూడా అందని ప్రపంచ రికార్డును తన పేరిట సృష్టించాడు. నిజానికి, రచిన్ రవీంద్ర ఐసీసీ టోర్నమెంట్‌లో 5 సెంచరీలు చేశాడు. అతను అతి తక్కువ ఇన్నింగ్స్‌లలో ఈ ఘనతను సాధించడం గమనార్హం.

రచిన్ రవీంద్ర కేవలం 13 ఇన్నింగ్స్‌లలో 5 సెంచరీలు సాధించాడు. అసలు విషయం ఏమిటంటే అతను తన వన్డే కెరీర్‌లో కేవలం ఐదు సెంచరీలు మాత్రమే చేశాడు. అవన్నీ ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీలలో సాధించడం విశేషం. అతను 2023 ప్రపంచ కప్‌లో 3 సెంచరీలు చేశాడు. ఇప్పుడు ఈ బ్యాట్స్‌మన్ ఛాంపియన్స్ ట్రోఫీలో 2 సెంచరీలు చేశాడు.

**రచిన్ రవీంద్ర గణాంకాలు..**

30 ఏళ్ల వయసులోపు ఐసీసీ వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాళ్లు సచిన్, రచిన్ మాత్రమే. ఇద్దరూ చెరో 5 సెంచరీలు సాధించారు. 25 ఏళ్లు లేదా అంతకంటే తక్కువ వయసులో ఐసీసీ టోర్నమెంట్లలో అత్యధికంగా 50ం స్కోర్లు చేసిన ప్లేయర్లు..సచిన్ టెండూల్కర్ - 9 సార్లు

రచిన్ రవీంద్ర - 7 సార్లులి

జాక్వెస్ కల్లిస్ - 6 సార్లు

ఉపుల్ తరంగ - 6 సార్లు

ఏబీ డివిలియర్స్ - 5 సార్లు

శుభ్‌మాన్ గిల్ %-% 5 సార్లు

స్టీవ్ స్మిత్ - 5 సార్లు

యువరాజ్ సింగ్ - 5 సార్లు

# డబ్బులు లేక, 8 నెలలుగా కూతురిని స్కూల్‌కి పంపలేదు.. దీన స్థితిలో బాబర్ ఆజం సోదరుడు..




బాబర్ అజామ్ బంధువు ఉమర్ అక్మల్ ఒక టాక్ షోలో మాట్లాడుతూ చాలా భావోద్వేగానికి గురయ్యాడు. తన కూతురిని స్కూల్‌కి కూడా పంపలేకపోయానంటూ ఈ పాకిస్తాన్ మాజీ క్రికెటర్ బాధపడ్డాడు. పాకిస్తాన్ తరపున 16 టెస్టులు, 121 వన్డేలు, 84 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన ఉమర్, కొన్ని తప్పులు చేయడంతో తన కెరీర్‌ను నాశనం చేసుకున్నాడు.ఒక వైపు, క్రికెట్ ఆటగాళ్ళు ఒక మ్యాచ్, టోర్నమెంట్ నుంచి లక్షలు, కోట్లు సంపాదిస్తుంటారు. మరోవైపు, పాకిస్తాన్ తరపున అనేక మ్యాచ్‌లను గెలిచిన ఆటగాడు మాత్రం.. ఎవరూ ఊహించలేని విధంగా అత్యంత దయనీయమైన స్థితిలో నిలిచాడు. ఈ ఆటగాడు మరెవరో కాదు ఉమర్ అక్మల్. పాకిస్తాన్ తరపున 16 టెస్టులు, 121 వన్డేలు, 84 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. ఉమర్ అక్మల్ ఒక టాక్ షోలో మాట్లాడుతూ.. తన ఆర్థిక పరిస్థితి చాలా దారుణంగా ఉందని, తన కూతురిని స్కూల్‌కి పంపించడానికి కూడా తన దగ్గర డబ్బు లేదని చెప్పుకొచ్చాడు. టాక్ షోలో ఉమర్ అక్మల్ మాట్లాడుతూ, 'మెక్‌డొనాల్డ్స్‌లో నా కూతురిని తినిపించేత డబ్బు నా దగ్గర లేదు. నేను చాలా నిజాయితీగా ఈ విషయం చెబుతున్నాను. ఫీజు కట్టడానికి నా దగ్గర డబ్బు లేకపోవడంతో నేను నా కూతురిని 8 నెలలుగా స్కూల్‌కి పంపలేదు. నా కుటుంబంలో ఎవరూ నాకు మద్దతు ఇవ్వలేదని, కష్ట సమయాల్లో నా భార్య మాత్రమే నాకు అండగా నిలిచిందని ఉమర్ అక్మల్ భావోద్వేగం చెందాడు. 'నా భార్య నాకు ప్రాణ స్నేహితురాలు. ఏది ఏమైనా, నేను మీతోనే నిలబడతాను' అంటూ నాకు ధైర్యం చెప్పిందంటూ ఉద్వేగం చెందాడు. ఉమర్ అక్మల్‌ను పాకిస్తాన్‌లో సూపర్‌స్టార్‌గా పరిగణించేవారు. కానీ, కొన్ని తప్పుల కారణంగా అతని కెరీర్ అకస్మాత్తుగా ముగిసింది. ఉమర్ అక్మల్, బాబర్ ఆజం ఇద్దరూ బంధువులు. బాబర్ క్రికెట్ ప్రాథమికాలను నేర్చుకుంటున్నప్పుడు, ఉమర్ అక్మల్ పాకిస్తాన్ స్టార్ బ్యాట్స్‌మన్. కానీ, బాబర్ తనకు ఏమాత్రం సహాయం చేయలేదని ఉమర్ అక్మల్ ఇటీవల ఆరోపించాడు. తనకు ఇష్టమైన అబ్బాయిలను ఆడించేవాడని, పాకిస్తాన్ బెంచ్ స్ట్రెంత్‌ను పట్టించుకోలేదంటూ విమర్శలు గుప్పించాడు. ఉమర్ అక్మల్ పాకిస్తాన్ తరపున 16 టెస్టుల్లో 35 కంటే ఎక్కువ సగటుతో 1003 పరుగులు చేశాడు. వన్డేల్లో, అతను 121 మ్యాచ్‌ల్లో 3194 పరుగులు చేశాడు. అందులో అతను 2 సెంచరీలు, 20 అర్ధ సెంచరీలు చేశాడు. ఈ ఆటగాడు టీ20లో 26 సగటుతో 1690 పరుగులు కూడా చేశాడు. ఉమర్ అక్మల్ తన కెరీర్‌లో మొత్తం 25 సెంచరీలు సాధించాడు. అక్మల్ గత 6 సంవత్సరాలుగా అంతర్జాతీయ క్రికెట్ ఆడలేదు. అతను తన చివరి మ్యాచ్‌ను 2019లో ఆడాడు. ఈ ఆటగాడు కేవలం 28 సంవత్సరాల వయసులో జట్టుకు దూరంగా ఉన్నాడు. ఆ తర్వాత అతను తిరిగి రాలేదు.

# ఏజ్ గ్యాప్ మ్యాటరే కాదంటున్న ప్రగ్యా



నందమూరి బాలకృష్ణ సరసన రెండు సినిమాల్లో హీరోయిన్ గా నటించింది ప్రగ్యా జైస్వాల్. అఖండ సినిమాతో పాటూ మొన్న సంక్రాంతికి రిలీజైన డాకు మహారాజ్ సినిమాలో కూడా ప్రగ్యా బాలయ్య సరసన జోడీగా నటించింది. ఈ నేపథ్యంలో బాలయ్య, ప్రగ్యా మధ్య వయసు తేడా చాలా ఉందని, అంత ఏజ్ గ్యాప్ తో ఎలా కలిసి నటించారని విమర్శలు కూడా వచ్చాయి. ఈ విషయంలో ప్రగ్యా రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో స్పందించింది. తనకు, హీరోకు మధ్య వయసు వ్యత్యాసమున్న మాట నిజమేనని, కానీ అదసలు మ్యాటరే కాదని, స్క్రీన్ మీద ఇద్దరినీ చూసినప్పుడు బాగా కనిపిస్తే చాలని తెలిపింది. పాత్రను ఎలా డిజైన్ చేశారో దాన్ని బట్టే నటీనటులను తీసుకుంటారని, ఆ పాత్రకు న్యాయం చేయగలను అనిపిస్తేనే ఆ సినిమాలో నటిస్తాను అంతే తప్ప ఏజ్ గ్యాప్ ను పట్టించుకోనని ప్రగ్యా జైస్వాల్ తెలిపింది. ఇక బాలయ్య గురించి మాట్లాడుతూ, ఆయనతో కలిసి నటించడం ఎంతో ఆనందాన్నిస్తుందని, ఆయన పక్కన ఉంటే పాజిటివిటీ ఉంటుందని, బాలయ్య గారి నుంచి చాలా నేర్చుకోవచ్చని ప్రగ్యా చెప్పింది. బాలయ్య అందరినీ సమానంగా చూస్తారని, అందరికీ సహకారం అందిస్తూ అందరి పట్ల ఎంతో గౌరవంగా ఉంటారని చెప్పిన ప్రగ్యా.. కెమెరా ఆన్, ఆఫ్ మధ్యలో ఈజీగా ఎలా మారొచ్చో ఆయన లాంటి లెజెండ్స్ దగ్గర చూసి నేర్చుకోవాలని, ఆయనలో ఎలాంటి ఫిల్టర్స్ ఉండవని బాలయ్యను తన పొగడ్తలతో ఆకాశానికెత్తేసింది. డాకు మహారాజ్ గురించి చెప్తూ ఆ సినిమా తన పుట్టినరోజైన జనవరి 12న రిలీజైందని తెలిపింది. తన బర్త్ డే రోజున రిలీజవడమే స్పెషల్ అనుకుంటే ఆ సినిమా బ్లాక్ బస్టర్ అవడం మరో స్పెషల్ అని, బాలయ్య గారితో కలిసి ఆ విజయాన్ని అందుకోవడం ఇంకా స్పెషల్ అని ప్రగ్యా తెలిపింది. ఈ ఇయర్ తనకు మంచి ఆరంభాన్ని ఇచ్చిందని, సినిమాలో కావేరి పాత్రపై అందరూ ప్రేమను కురిపిస్తున్నారని ప్రగ్యా తెలిపింది. డాకు మహారాజ్ చూశాక అందరూ తనని డాకు మహారాణి అంటున్నారని, సినిమాలో గర్భవతిగా నటించడం చాలా కొత్తగా అనిపించిందని, కడుపులోని బిడ్డ కోసం కావేరి చేసిన పోరాటాన్ని అందరూ అభినందిస్తున్నారని ప్రగ్యా ఆనందం వ్యక్తం చేసింది. బాబీ కొల్లి దర్శకత్వంలో వచ్చిన డాకు మహారాజ్ రూ.150 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లను అందుకుని మంచి హిట్ గా నిలిచింది.

# శివ కార్తికేయన్ పరాశక్తి టీజర్ టాక్..!

శివ కార్తికేయన్, రవి మోహన్, అధర్వ, శ్రీలీల ప్రధాన పాత్రలుగా వస్తున్న సినిమా పరాశక్తి. డాన్ పిక్చర్స్ బ్యానర్ లో ఆకాష్ భాస్కరన్ ఈ సినిమా నిర్మిస్తున్నారు. ఈ సినిమాను సుధ కొంగర డైరెక్ట్ చేస్తున్నారు. పరాశక్తి కి సంబంధించిన టీజర్ లేటెస్ట్ గా రిలీజ్ చేశారు మేకర్స్. పీరియాడికల్ స్టోరీగా రాబోతున్న ఈ సినిమాలో శివ కార్తికేయన్ ఒక స్టూడెంట్ లీడర్ గా కనిపించనున్నారు. సైన్యమై కదిలిరా అంటూ స్టూడెంట్ లీడర్ గా శివ కార్తికేయన్ చెప్పిన డైలాగ్ అదిరిపోయింది. టీజర్ అంతా కూడా డిఫరెంట్ అప్పీల్ తో ఆడియన్స్ ని ఇంప్రెస్ చేసేలా ఉంది. శ్రీలీల, అధర్వ ఇద్దరు వెరైటీ లుక్స్ తో కనిపించారు. శివ కార్తికేయ, రవి మోహన్ ఇద్దరి ఫేస్ ఆఫ్ సీన్స్ సినిమాలో హైలెట్ అయ్యేలా ఉన్నాయి.

అమరన్ తో సూపర్ హిట్ అందుకున్న శివ కార్తికేయన్ పరాశక్తితో మరో పవర్ ఫుల్ సినిమాతో వస్తున్నాడని చెప్పొచ్చు. సినిమా టీజర్ అయితే ఆకట్టుకోగా సినిమా కూడా ఇదే రేంజ్ లో ఉంటే మాత్రం శివ కార్తికేయన్ ఖాతాలో మరో హిట్ పడినట్టే లెక్క. కథల ఎంపికలో తన మార్క్ చూపిస్తూ ఆడియన్స్ కు ఎలాంటి సినిమాలు చేస్తే మెచ్చుతారో బాగా కనిపెట్టేసిన శివ కార్తికేయన్ కెరీర్ లో ఇప్పుడు సూపర్ ఫాం కొనసాగిస్తున్నాడు. అమరన్ తో కెరీర్ బెస్ట్ హిట్ అందుకుని బాక్సాఫీస్ షేక్ చేసిన శివ కార్తికేయన్ ఈ పరాశక్తితో ఎలాంటి ఫలితాన్ని అందుకుంటాడో చూడాలి.

పరాశక్తి సినిమా టీజర్ ఐతే ఇంప్రెస్ చేసింది. సూరరై పొట్రు తర్వాత సుధ కొంగర చేస్తున్న ఈ సినిమా టీజర్ తోనే అంచనాలు పెంచారు.

ముఖ్యంగా రెండు నిమిషాల టీజర్ లోనే కెమెరా వర్క్, కథనం నడిపించిన తీరు ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేశాయి. సుధ కొంగర ఈసారి కూడా మరో అద్భుతమైన కథతో వస్తున్నారని అర్థమవుతుంది. పరాశక్తి టీజర్ శివ కార్తికేయన్ ఫ్యాన్స్ కే కాదు కామన్ ఆడియన్స్ కి నచ్చేసింది. ఐతే టీజర్ లో కథ రివీల్ చేయకపోయినా సినిమా ఏంటన్నది మాత్రం చూపించారు. మరి సుధ కొంగర శివ కార్తికేయన్ కాంబో ఈసారి ఎలాంటి ట్రీట్ అందిస్తుందో చూడాలి.




# ఆ స్టార్ డైరెక్టర్ టిల్లుబాబుని సెట్ చేసాడా?



ఎంత పెద్ద డైరెక్టర్ కి అయినా హీరో దొరకడం కష్టంగా మారిన సంగతి తెలిసిందే. స్టార్ హీరోలంతా వేర్వేరు ప్రాజెక్ట్ లతో బిజీగా ఉంటున్నారు. ఎప్పుడో జరిగిన కమిట్ మెంట్లను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ వస్తున్నారు. టైర్ -2 హీరోలు కూడా అంతే బిజీగా ఉంటున్నారు. పైగా టాలీవుడ్ ది పాన్ ఇండియా రేంజ్ కావడంతో? హీరోల ప్లానింగ్ కూడా అదే లెవల్లో ఉంటుంది. ఈ నేపథ్యంలో ఆషామాషీ కథలతో అప్రోచ్ అయితే పనవ్వడం లేదు.

బ్లాక్ బస్టర్ ఇచ్చిన డైరెక్టర్లు కూడా క్యూలో ఉంటున్నారు. ఫ్యామిలీ స్టాం తర్వాత తర్వాత దర్శకుడు పరుశురాం ఇంత వరకూ కొత్త ప్రాజెక్ట్ ప్రకటించని సంగతి తెలిసిందే. అంతకు ముందు మహేష్ తో సర్కారు వారి పాటఅంటూ మాస్ హిట్ అందుకున్నాడు. అలాంటి డైరెక్టర్ ఫ్యామిలీ స్టార్ తర్వాత హీరో కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి వచ్చింది. చూసి చూసి అతడు తాజాగా యంగ్ హీరో సిద్దు జొన్నలగడ్డను సెట్ చేసినట్లు తెలుస్తోంది.


ఇద్దరి కాంబినేషన్ లో ఓ సినిమాకి రంగం సిద్దమవుతున్నట్లు సమాచారం. ఇటీవలే లైన్ వినిపించిన పరుశురాం నచ్చడంతో దాన్ని డెవలప్ చేసే పనిలో ఉన్నాడుట. ఆ పనులు ఏడాది ద్వితియార్ధానికి పూర్తవుతాయని అం టున్నారు. అనంతరం చిత్రాన్ని పట్టాలెక్కించాలని ప్లాన్ చేస్తున్నారట. ఈ చిత్రాన్ని నిర్మించడానికి దిల్ రాజు ముందుకొచ్చారట. ఫ్యామిలీ స్టార్ని కూడా రాజుగారే నిర్మించిన సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా భారీ అంచనాల మధ్య రిలీజ్ అయినా ఆశించిన ఫలితాలు సాధించలేదు. నిర్మాతకు నష్టాలే తెచ్చి పెట్టింది. ఇప్పుడా నష్టాలను పూడ్చడం కోసం మరో సినిమా పరశురాం అదే బ్యానర్లో చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. సిద్దు జొన్నల గడ్డ మంచి ఫాంలో ఉన్నాడు. యూత్ ఫుల్ హీరోగా మంచి క్రేజ్ ఉంది. యూత్ ఫుల్ స్టోరీలు రాయడంలో పరశురాం స్పెషలిస్ట్ . ఈ నేపథ్యంలో సిద్దు కోసం మంచి స్టోరీ సిద్దమవుతుందనే అంచ నాలున్నాయి.

# శ్రీలీల స్వీయ నియంత్రణ...!



రాఘవేంద్రరావు కొత్త పెళ్లి సందడి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రీలీల. ఆ సినిమా నిరాశ పరిచిన కూడా హీరోయిన్ గా అందరి దృష్టిని ఆకర్షించింది. మొదటి సినిమాతో ఫ్లాప్ అవ్వడంతో శ్రీలీల కెరీర్ గురించి కొందరు అనుమానాలు వ్యక్తం చేశారు. కానీ శ్రీలీల మాత్రం వచ్చిన అవకాశాలను చేసుకుంటూ వెళ్ళింది. రవితేజ తో చేసిన ధమాకా సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు, ఆ సినిమాలోని మాస్ డాన్స్ తో శ్రీలీల మాస్ ఆడియన్స్ దృష్టిన ఆకర్షించి, వారికి ఫేవరెట్ గా మారింది. ధమాకా వల్ల వరుస ఆఫర్లు వచ్చాయి. ధమాకా హిట్ తర్వాత శ్రీలీల బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసే అవకాశం దక్కించుకుంది. ఆమె కూడా కథ ల విషయంలో పట్టింపు లేకుండా, దర్శకుడు, హీరో ఎవరు అనే విషయాన్ని పరిగణలోకి తీసుకుని సినిమాలు చేయడం మొదలు పెట్టింది. అయితే కొన్ని సినిమాలు నిరాశ పరచడంతో పాటు, కొన్ని సినిమాలు తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాయి. దాంతో శ్రీలీల కొత్త సినిమాల ఎంపిక విషయంలో కాస్త జాగ్రత్త పాటించాలనే నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. అందులో భాగంగానే ఈ మధ్య కాలంలో తన వద్దకు వచ్చిన కొన్ని ఆఫర్లను సున్నితంగా తిరస్కరించిందట.ప్రస్తుతం తెలుగు లో రెండు సినిమాలు, తమిళ్ లో ఒక సినిమాను చేస్తున్న శ్రీలీల బాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అవుతుందని సమాచారం అందుతోంది. హిందీ లో సిద్దార్థ్ మల్హోత్ర కు జోడీగా సినిమాను చేయబోతుంది. ఆ సినిమాను అక్టోబర్ లో ప్రారంభించబోతున్నట్లుగా తెలుస్తోంది. మరో వైపు మిట్టి సినిమా లో కూడా శ్రీలీల నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. ఆ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ ఇప్పటికే ముగింపు దశకు చేరుకుంది. ఇక తెలుగు లో ఈమె నటిస్తున్న సినిమాలు కూడా వివిధ దశల్లో ఉన్నాయి.ఎక్కువ సినిమాల్లో నటించే అవకాశాలు వస్తున్నప్పటికీ శ్రీలీల స్వీయ నియంత్రణ పాటిస్తున్నట్లుగా తెలుస్తోంది. నటిగా ఎక్కువ సినిమాలు చేయడం కంటే కూడా మంచి సినిమాలు మంచి పాత్రలు చేయాలి అనే ఉద్దేశ్యంతో ఈ అమ్మడు ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే ఇటీవల వచ్చిన స్టార్ హీరో సినిమాలోని ఐటెం సాంగ్ ఆఫర్ ను కూడా సున్నితంగా తిరస్కరించిందట. ముందు ముందు పెద్ద హీరోల సినిమాల్లో మంచి పాత్రలతో శ్రీలీల రావాలని ఆశ పడుతోంది. మరి అది ఎంతవరకు సాధ్యం, స్వీయ నియంత్రణ వల్ల శ్రీలీల కెరీర్ కి ఎంత ప్లస్ అవుతుంది అనేది చూడాలి.

# మహేష్ - బాలయ్య.. ఇప్పుడు రవితేజ!



టాలీవుడ్ నిర్మాత సంస్థ సితార ఎంటర్టైన్మెంట్స్.. వరుస సినిమాలతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. లైనప్ లో క్రేజీ చిత్రాలు చేర్చుకుంటూ అదరగొడుతోంది. తద్వారా యంగ్ ప్రొడ్యూసర్ నాగవంశీ మంచి హిట్స్ అందుకుంటున్నారు. గత ఏడాది పలు సినిమాలతో ఆడియన్స్ ను మెప్పించారు. ఇప్పుడు 2025లో అనేక మూవీస్ ను తీసుకురానున్నారు.

రీసెంట్ గా నాగవంశీ నిర్మించిన డాకు మహారాజ్ మూవీ సూపర్ హిట్ అయింది. బాబీ కొల్లి దర్శకత్వం వహించిన ఆ మూవీ.. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి ఆడియన్స్ ను ఆకట్టుకుంది. ఇక రానున్న రోజుల్లో వరుసగా సితార బ్యానర్ పై రూపొందుతున్న పలు క్రేజీ సినిమాలు రిలీజ్ కానున్నాయి. అందులో మాస్ మహారాజ్ రవితేజ నటిస్తున్న మాస్ జాతర ఒకటి.సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్న రవితేజ.. మాస్ జాతరతో కమ్ బ్యాక్ ఇవ్వాలని చూస్తున్నారు. రీసెంట్ గా మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్ ప్రకారం.. మూవీ ద్వారా ఫ్యాన్స్ కు ఫుల్ మీల్స్ పక్కా అని క్లియర్ గా తెలుస్తోంది. అభిమానులు కోరుకునే అన్ని ఎలిమెంట్స్ కూడా సినిమాలో ఉండనున్నట్లు అర్థమవుతోంది. ఫ్యాన్స్ చిత్రాన్ని కచ్చితంగా ఎంజాయ్ చేస్తారనేలా టీజర్ ఉంది.సంక్రాంతికి వచ్చిన డాకు మహారాజ్ ను చూసి కూడా నందమూరి ఫ్యాన్స్ ఫుల్గా ఎంజాయ్ చేశారు. డాకు మ్యానియాకు థియేటర్స్ లో ఊగిపోయారు. అదే సమయంలో గత ఏడాది వచ్చిన గుంటూరు కారం మూవీలో మహేష్ యాక్షన్, రోల్ చూసి ఆయన ఫ్యాన్స్ చాలా సంబరపడిపోయారు. రమణగాడి మాస్ జాతర అంటూ ఓ రేంజ్ లో రచ్చ రచ్చ చేశారు.అలా బాలయ్య, మహేష్ బాబుతో సితార బ్యానర్ పై నాగవంశీ రూపొందించిన రెండు సినిమాలు.. ఫ్యాన్స్ కు నచ్చేలా ఉన్నాయి. ఇప్పుడు మాస్ జాతర కూడా అలాగే ఉండనుందనే చెప్పాలి. టీజర్ లో అలాంటి వైబ్స్ ఫుల్ గా కనిపిస్తున్నాయి. దీని బట్టి చూస్తే నిర్మాతకు లక్ బాగానే కలిసి వస్తుంది. తీసుకొచ్చే స్టఫ్... మినిమమ్ ఎంటర్టైన్మెంట్ ఇచ్చి ఫ్యాన్స్ కు బాగా నచ్చుతుందంటే లక్ కూడా ఉండాల్సిందే కదా.అదే సమయంలో కంటెంట్ పై నెగిటివ్ రివ్యూస్ వస్తున్నా.. వసూళ్లతో పాటు బిజినెస్ విషయంలో ఎలాంటి ఢోకా ఉండటం లేదు. గుంటూరు కారం మూవీ సూపర్ హిట్ కాకపోయినా.. బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్స్ వచ్చాయి. ఎలాంటి నష్టం రాలేదని వినికిడి. డాకు మహారాజ్ నాన్ థియేట్రికల్, థియేట్రికల్ తోనే సాలిడ్ ప్రాఫిట్స్ అందుకున్నారు నాగవంశీ. అయితే కంటెంట్ పై నెగిటివ్ కామెంట్స్ వచ్చినా ఫ్యాన్స్ జోష్ లో ఉండడం వల్ల అవన్నీ పెద్దగా హైలెట్ కావడం లేదు. మంచి బిజినెస్ లు జరుగుతున్నాయి. ఇప్పుడు రవితేజ తో చేస్తున్న మాస్ జాతర ప్రయోగం కూడా అలాంటిదే. భాను భోగవరపు దర్శకుడిగా పరిచయమవుతున్న ఆ సినిమాలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది. టైటిల్ తగ్గట్లే రవితేజను పూర్తిగా మాస్ యాక్షన్ రోల్ లో కనిపించనున్నారు. మరి ఎలాంటి హిట్ అందుకుంటారో వేచి చూడాలి.